


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 07 అక్టోబరు 2021   సంపుటి : 03   సంచిక : 57   పేజీలు : 4   వెల : రూ 3-00


## రెండున్నరేళ్లలో ఇంత అరాచకమా?: చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో రెండున్నరేళ్లలో ఇంత అరాచకం, అప్రతిష్టపాలైన ప్రభుత్వం దేశ చరిత్రలో లేదని, అవినీతి, అరాచకం, అబద్ధాలలో తప్ప ప్రతి అంశంలోనూ సీఎం జగన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. "ఒక సైకో నుంచి శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఎదురైందని... పార్టీ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో మాజీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జిలు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ పరిశీలకులు, ఇతర ముఖ్యనేతలతో నేడు చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఏపీ సర్కారు ఆకృత్యాలను ప్రజల కోసం, రాష్ట్రం కోసం భరిస్తున్నామని, టీడీపీకి కార్యకర్తలే బలమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో పోలీసులు, వైసీపీ గూండాలతో వీరోచితంగా పోరాడుతూ.. జైలుకు కూడా వెళ్లి వస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి 2019 ఎన్నికల్లో వైసీపీ లబ్ధి పొందిందని, ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి గోబెల్స్ ప్రచారం చేశారని, నేడు అన్ని విషయాలు ప్రజల నిజజీవితంలో అవగతం అవుతున్నాయని టీడీపీ అధినేత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.జగన్‌రెడ్డి మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని, బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉపాధి హామీ బిల్లుల బకాయిలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. 12శాతం వడ్డీతో కలిపి బిల్లులు ఇవ్వాలని న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుతోనైనా జగన్ రెడ్డి తీరు మార్చుకోవాలని సూచాంచారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయంలో టీడీపీ చివరి వరకూ పోరాడి విజయం సాధించిందని గుర్తుచేశారు. ఇప్పుడు పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలేదన్నారు. సుమారు రూ.70 వేల కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని చెప్పారు. టిడ్కో ఇళ్లను ఇంతవరకు లబ్దిదారులకు కేటాయించకుండా నాశనం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయం కోసం ప్రభుత్వమే మద్యాన్ని బలవంతంగా తాగించే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. లిక్కర్ పై రూ. 75వేల కోట్లు అప్పు చేస్తున్నారని, ఆడబిడ్డల తాళిబొట్లతో కూడా ఆడుకునే పరిస్థితికి వచ్చారని మండిపడ్డారు. "ఏపీలో ఉండే మద్యం బ్రాండ్స్ దేశంలో ఎక్కడైనా ఉన్నాయా? మద్యం బ్రాండ్స్ ఎందుకు మార్చారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. సొంతంగా మద్యం తయారుచేసుకుంటూ, నాసిరకం బ్రాండ్లతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతిస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నారని ఆరోపించారు. ఏపీని డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చారని, గంజాయి, హెరాయిన్ అడ్డాగా రాష్ట్రాన్ని మార్చారని తీవ్రంగా మండిపడ్డారు. డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు టీడీపీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపడతామని తెలిపారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తమ వంతు కృషిచేస్తామని పేర్కొన్నారు.

## విలేజ్ క్లినిక్స్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: సీఎం జగన్



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్య శాఖపై తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. కోవిడ్ ?19 నివారణ, నియంత్రణ, వ్యాక్సినేషన్‌తో పాటు హెల్త్ హబ్స్‌పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో కొత్తగా చేపడుతున్న 16 మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రగతిపై చర్చించారు. కొత్త మెడికల్ కాలేజీల విషయంలో ఏమైనా అంశాలు పెండింగ్‌లో ఉంటే.. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ నెలాఖరు నాటికి వాటిని పరిష్కరించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.కొత్త పీహెచ్‌సీల నిర్మాణం, ఉన్న పీహెచ్‌సీల్లో నాడు?నేడు పనులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలుకు అవసరమైన 104 వాహనాల కొనుగోలు.. వీటిని పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు సీఎం జగన్. వచ్చే ఏడాది జనవరి 26 నాటికి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ

**వైద్యం కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండకూడదు మనకు కావాల్సిన స్పెషలైజేషన్‌తో కూడిన ఆస్పత్రుల నిర్మాణంపై దృష్టి పెట్టాలన్న సీఎం**

డాక్టర్ కాన్సెప్ట్‌ను అమల్లోకి తీసుకురావడానికి అన్నిరకాలుగా సిద్ధంగా ఉండాలని.. విలేజ్ క్లినిక్స్ నిర్మాణంపైనా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టిపెట్టామని సీఎం జగన్ తెలిపారు. స్వేచ్ఛ ద్వారా బాలికల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నామని.. నెలకు ఒక్కసారి ఈ రకమైన కార్యక్రమం చేపట్టాలన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పీహెచ్‌సీ వైద్యుల నియామకాల్లో మహిళా డాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు సీఎం జగన్. ఆరోగ్య శ్రీ పై గ్రామ, వార్డు సచివాలయాల్లో హోర్డింగ్స్ పెట్టి.. దాని రిఫరెల్ మీద ప్రచారం ఉండాలని.. ఆరోగ్య మిత్రల ఫోన్‌నంబర్లను సచివాలయాల హోర్డింగ్స్‌లో ఉంచాలలని సీఎం ఆదేశించారు. ఎమ్‌పానెల్ ఆస్పత్రుల జాబితాలను అందుబాటులో ఉంచాలన్నారు. డిజిటల్ పద్ధతుల్లో పౌరులకు ఎమ్‌పానెల్ ఆస్పత్రుల జాబితాలు అందుబాటులో ఉంచాలని అలానే 108 వెహికల్స్ సిబ్బందికి కూడా రిఫరెల్ ఆస్పత్రుల జాబితా అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. హెల్త్‌కార్డుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య వివరాలన్నీ కూడా క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉండాలని సీఎం జగన్ తెలిపారు. పరీక్షలు, వాటి ఫలితాలు, చేయించుకుంటున్న చికిత్సలు, వినియోగిస్తున్న మందులు.. ఇలా ప్రతి వివరాలను ఆ వ్యక్తి డేటాలో భద్రపరచాలన్నారు. దీనివల్ల వైద్యంకోసం ఎక్కడకు వెళ్లినా ఈ వివరాలు ద్వారా సులభంగావైద్యం చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్లడ్ గ్రూపు లాంటి వివరాలు కూడా ఇందులో ఉండాలన్న సీఎం జగన్ 104 ద్వారా వైద్యం అందించే క్రమంలో చేస్తున్న పరీక్షల ఫలితాలకు సంబంధించిన డేటాను ఎప్పటికప్పుడు ఈ హెల్త్‌కార్డుల్లో పొందుపర్చాలన్నారు. డిజిటల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా పౌరులందరికీ కూడా హెల్త్‌ఐడీలు క్రియేట్‌చేస్తున్నామని అధికారులు తెలియజేశారు.

## కాకినాడ టీడీపీ కార్యాలయాన్ని ముట్టడించిన బోటు యజమానులు



తూర్పుగోదావరి: కాకినాడ టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. బోటు యమజానులు టీడీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురయిన బోటుపై టీడీపీ నేత పట్టాభి అసత్య ప్రచారం చేశాడు. పట్టాభి వ్యాఖ్యలపై ఆగ్రహించిన బోటు యజమానులు.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. క్షమాపణలు చెప్పాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ నేతలు, మత్స్యకారులకు మధ్య తోపులాట జరిగింది. బోటు యజమానులు ఆందోళనతో పట్టాభి టీడీపీ కార్యాలయంలో దాక్కున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా కాకినాడ డీఎస్పీ భీమారావు మాట్లాడుతూ.. కాకినాడలో బోటు దగ్ధం ప్రమాదవశాత్తు జరిగింది. ఆరోజు సాయంత్రం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కొండబాబు కూడా బోటు యాజమానిని పరామార్శించారు.మాజీ ఎమ్మెల్యే ధూళిపాళి నరేంద్ర దగ్ధమైన బోటులో మాదకద్రవ్యాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ ఆరోపణల పై వారంలోగా ఆధారాలు ఇవ్వాలని ధుళిపాలికి నోటిసు జారీ చేస్తున్నాం" అని తెలిపారు.

## కృష్ణా ట్రిబ్యునల్‌పై తెలంగాణ పిటిషన్ ఉపసంహారణకు అనుమతి



న్యూఢిల్లీ : కృష్ణా ట్రిబ్యునల్ నియామకంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ఉపసంహారణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కృష్ణా జలాల పంపకంపై కొత్త ట్రిబ్యునల్ కోరుతూ గతంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ పిటిషన్ ఉపసంహరణపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి.ట్రిబ్యునల్ ఏర్పాటుపై ప్రస్తుతం ఆదేశాలు ఇవ్వట్లేదని సుప్రీంకోర్టు తెలిపింది. అభ్యంతరాల దాఖలుకు ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు అవకాశం కోరాయి. దీంతో అభ్యంతరాల దాఖలుకు ఆ రెండు రాష్ట్రాలకు కోర్టు అనుమతి ఇచ్చింది. పిటిషన్ ఉపసంహరించుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్రం తెలిపింది. కేంద్రం సూచనతో పిటిషన్ ఉపసంహారణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరింది. దీంతో త్రిసభ్య ధర్మాసనం పిటిషన్ ఉపసంహారణకు అనుమతి ఇచ్చింది.

## ట్రిపుల్ ఐటీ ఫలితాలు విడుదల



ఒంగోలు: రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ట్రిపుల్ ఐటీ ప్రవేశ పరీక్ష-2021 ఫలితాలు విడుదల అయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బుధవారం ఫలితాలను విడుదల చేశారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మంత్రి సురేష్ ఫలితాలను విడుదల చేశారు. సెప్టెంబర్ 26న పరీక్ష నిర్వహించగా.. రికార్డు సమయంలో 10 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో తొలి ఐదుస్థానాల్లో నిలిచినవారు..

1. ఎం. గుణశేఖర్ (ధర్మవరం, అనంతపురం)
2. శ్రీచక్రధరణి (మైదుకూరు, వైఎస్సార్ జిల్లా)
3. ఎం. చంద్రిక (విజయనగరం జిల్లా)
4. వెంకటసాయి సుభాష్ (జమ్మలమడుగు, వైఎస్సార్ జిల్లా)
5. జి. మనోజ్ఞ (మండపేట, తూ.గో జిల్లా)

## రైతుల హక్కులను కాలరాస్తున్నారు: రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ: రైతుల హక్కులను ఊడలాక్కుంటున్నారని, ఒక పద్ధతి ప్రకారం వారిపై దాడులు జరుపుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. నలుగురు రైతులతో సహా ఎనిమిది మందిని పొట్టనపెట్టుకున్న లఖింపూర్ హింసాత్మక ఘటనలో బాధిత కుటుంబాలను పరామర్శించి, సంఘీభావం తెలిపేందుకు రాహుల్ ప్రతినిధి బృందం బుధవారం ఆ ప్రాంతంలో పర్యటించనుంది. ఢిల్లీ నుంచి లక్నో బయలుదేరే ముందు రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, 144 సెక్షన్ ప్రకారం నలుగురు లేదా ఐదుగురు గుమిగూడరాదని, అందుకు



అనుగుణంగానే తమలో ముగ్గురు అక్కడ పర్యటిస్తారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు గుపిస్తూ, ఒక పద్ధతి ప్రకారం రైతుల హక్కులను దోచుకుంటున్నారని అన్నారు."రైతులపై వాహనాలు తోలుతున్నారు. హత్యలు చేస్తున్నారు. లఖింపూర్ ఘటనలో కేంద్ర మంత్రి, ఆయన కుమారుడి పేర్లు బయటకు వచ్చాయి. నిన్ననే ప్రధాని లక్నోలో పర్యటించారు. లఖింపూర్ మాత్రం వెళ్లలేదు. రైతులపై క్రమ పద్ధతిలో జరుగుతున్నా దాడి ఇది" అని రాహుల్ విమర్శించారు. నిందితులపై చర్య తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ప్రతిపక్షాల బాధ్యత అని, ప్రతిపక్షాలు ఆ పని చేయకుంటే హత్రాస్ ఘటనను పట్టించుకునే వారే కాదని అన్నారు. లఖింపూర్‌కు వెళ్తుండగా ప్రియాంక గాంధీని నిర్బంధంలోకి తీసుకోవడంపై అడిగినప్పుడు, ఆ విషయం నిజమేనని, కానీ రైతుల గురించే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. దీనికి ముందు రాహుల్ గాంధీ ఓ ట్వీట్ చేస్తూ, ప్రియాంక గాంధీ నిజమైన కాంగ్రెస్‌వాది అని ప్రశంసించారు. "భయం ఎరుగని వ్యక్తిని మీరు కస్టడీలో ఉంచారు. ఆమె నిజమైన కాంగ్రెస్‌వాది. ఎప్పటికే అలాగే ఉంటారు" అని రాహుల్ ట్వీట్ చేశారు.

## 'రైతుల ఆనందం చూడలేక టీడీపీ నేతలకు కడుపుమంట'

**మంత్రి కురసాల కన్నబాబు**

కాకినాడ: రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు భరోసా సహా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుల ఆనందం చూడలేక టీడీపీ నేతలకు కడుపుమంట అని మండిపడ్డారు.క్రాప్ హాలీడే అంటూ.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ క్రాప్ హాలీడే ప్రకటించారో ఆధారాలు చూపించాలని అన్నారు. విద్యుత్ మీటర్ల వల్ల ఒక్కరైతుకైనా రూపాయి భారం పడిందా? అని ప్రశ్నించారు. మీటర్లపై రైతులకు లేని అభ్యంతరం టీడీపీ నేతలకు ఎందుకని నిలదీశారు.



## జడ్జీలను దూషించిన కేసులో హైకోర్టు విచారణ

అమరావతి: జడ్జీలను దూషించిన కేసులో సీబీఐ చేసిన దర్యాప్తుపై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనికి సంబంధించిన స్టేటస్ రిపోర్టును సీబీఐ దాఖలు చేసింది. ఇప్పటికే




ఐదుగురు నిందితులను అరెస్టు చేసి చార్జిషీట్ వేశామని అధికారులు కోర్టుకు తెలిపారు. విదేశాల్లో ఉన్న నిందితులను విచారించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీబీఐ దృష్టి సారించాలని హైకోర్టు ఆదేశిస్తూ.. తదుపరి కేసు విచారణ ఈ నెల 28కి వాయిదా వేసింది.

## ఒకరి పొట్ట కొట్టి.. మరొకరికి డబ్బులిస్తామనడం సరికాదు: రఘురామ

న్యూఢిల్లీ: నరేగా నిధులపై హైకోర్టు తీర్పు హర్షనీయమని ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకరి పొట్ట కొట్టి.. మరొకరికి డబ్బులిస్తామనడం సరికాదన్నారు. అందరికీ నరేగా బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెండర్లకు ప్రభుత్వం పిలిచినా పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకురాని పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో ఎక్కడ టెండర్లు వేసినా.. తెలుగువారుంటారన్నారు. కానీ ఏపీలో టెండర్లు వేస్తే ఎవరూ ముందుకు రావడం లేదని రఘురామ అన్నారు. రంజాన్ పండుగకు తోఫాలు, క్రిస్టమస్‌కు కానుకలు ఇస్తారని.. మరీ హిందువుల పండుగలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అమరావతిని పొర్యాంశం నుంచి తీసేయడం దారుణమన్నారు. అసలు అమరావతి పొర్యాంశం ఎందుకు తీసేయాల్సి వచ్చిందని రఘురామ ప్రశ్నించారు.

# సంపాదకీయం

గురువారం 07 అక్టోబరు 2021

## రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవలోకి వచ్చి ఇరవై ఏళ్లు కావస్తుంది. రెండు దశాబ్దాలుగా మోదీ ప్రజా జీవితంలోకి వచ్చారు. ఇరవై ఏళ్ల నుంచి మోదీ ఎక్కడా అపజయం అన్నది చూడలేదు. ఆయన పొలిటికల్ గ్రాఫ్ పెరగడమే తప్ప తరిగింది ఇంతవరకూ లేదు. మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోనే ఆయన పదవులకు వన్నె తెచ్చారు. మోదీ ఇరవై సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కొనలేదు. నరేంద్ర మోదీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. దాదాపు 13 ఏళ్ల పాటు గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ కొనసాగారు. గుజరాత్ అభివృద్ధి మాత్రమే ఆయనకు ఢిల్లీ పీఠం దక్కిందని చెప్పాలి. గుజరాత్ లో జరిగిన అభివృద్ధిని చూసి దేశాన్ని కూడా అదే బాటలో నడుపుతారని దేశం మొత్తం భావించింది. అందుకే ఆయన సారథ్యంలోని భారతీయ జనతా పార్టీ రెండుసార్లు వరసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఒక రకంగా చెప్పాలంటే మోదీ ఫేస్ కమలం పార్టీకి బాగా ఉపయోగపడింది. అదే సమయంలో బీజేపీని సరైన ట్రాక్ లో మోదీ నడిపారు. దేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకూ అనేక రాష్ట్రాల్లో కాషాయ జెండా ఎగరిందంటే మోదీ చరిష్మాయే కారణమని వేరే చెప్పనక్కరలేదు. జనాన్ని ఆకట్టుకోవడంలో దేశంలో ఇందిరాగాంధీ తర్వాత అంతటి నేతగా మోదీని అభివర్ణించక తప్పదు. ఆయన ప్రసంగంలో చెణుకులు, హావభావాలు జనాలను మెస్మరైజ్ చేస్తాయి. మోదీ ప్రజాసేవలోకి వచ్చి ఇరవై ఏళ్లు అవుతున్న సందర్భంగా బీజేపీ దేశంలో పెద్దయెత్తున సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 7వ తేదీన దేశ వ్యాప్తంగా బీజేపీ కార్యక్రమాలను నిర్వహించనుంది. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7న నదులను క్లీన్ చేయడం, మోదీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటివి దేశ వ్యాప్తంగా చేపట్టనున్నారు. బూత్ స్థాయి కార్యకర్తల నుంచి కేంద్ర మంత్రుల వరకూ ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ప్లాన్ చేశారు. టైమ్స్ జాబితాలో వరసగా నాలుగోసారి చోటు దక్కించుకొని ఇటీవల ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ప్రధాని మోదీ.. మరో ఘనత సాధించారు. వరసగా 20 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రపంచ నేతల సరసన నిలిచారు. 2001లో సరిగ్గా ఇదే రోజున ఆయన గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 13 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగారు. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆ పదవి నుంచి తప్పుకొని బీజేపీ తరపున ప్రధాని అభ్యర్థిగా బరిలోకి దిగారు. పార్టీకి చరిత్రాత్మక విజయం అందించారు. 2014లో ప్రధాని పదవి చేపట్టిన మోదీ ఏడేళ్లుగా ఆ హోదాలో కొనసాగుతున్నారు. మొత్తంమీద 2001 నుంచి వరుసగా 20 ఏళ్ల పాటు ఆయన అధికారంలో ఉన్నారు. తాను పోటీ చేసిన ఏ ఎన్నికల్లోనూ ఓటమిని చవిచూడలేదు. తాజాగా ప్రధాని మోదీ సాధించిన ఘనతపై బీజేపీ నేతలు, ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు. ట్విటర్‌లో చ20బిప్రజవజీతీూటఔజీఓనీ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ప్రపంచంలో ఎక్కువ కాలం అధికారంలో ఉన్న వ్యక్తుల్లో మోదీ ఒకరంటూ కేంద్ర మంత్రి రవి శంకర్ ప్రసాద్ కొనియాడారు. అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్, బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్ పదవీ కాలాలతో ప్రధాని మోదీ పదవీ కాలాన్ని పోల్చారు. భారతీయులందరికీ ఇది ఎంతో గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంతో పాటు భారత్‌లో శాంతి, స్థిరత్వం కోసం మరింత కాలం అధికారంలో కొనసాగే శక్తి మోదీకి లభించాలంటూ ఆయన ట్వీట్ చేశారు. మోదీకి అభినందనలు తెలుపుతూ పలువురు మంత్రులు ట్వీట్లు చేశారు.

## హాట్ కేక్ ను తలపిస్తున్న విశాఖ భూములు

విశాఖపట్టణం, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)విశాఖలో భూములకు డిమాండ్ పెరిగింది. విశాఖను పరిపాలన రాజధానిగా ప్రకటించిన వెంటనే భూముల క్రయవిక్రయాలు విశాఖలో విపరీతంగా పెరిగాయి. ఈ ఏడాది జనవరి నెలలో ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో మూడు రాజధానుల ప్రకటన చేశారు. అప్పటి నుంచే విశాఖ భూములకు డిమాండ్ పెరిగింది. విశాఖ రాజధానితో పాటు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం కూడా విశాఖలో భూముల ధరలు పెరగడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. మామూలుగానే విశాఖలో భూముల ధరలు ఎక్కువ. ప్రశాంతమైన నగరం, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటంతో ఎక్కువ మంది విశాఖలో స్థిరపడాలనుకుంటారు. అంతేకాదు విశాఖలో కొంత కాలం ఉన్న వారు అక్కడి వాతావరణానికి అలవాటుపడి అక్కడి నుంచి కదలరు. దీంతో పాటు అనేక కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం కూడా విశాఖకు కలసి వచ్చింది. నిజానికి జనవరి నెలనుంచే విశాఖలో భూముల క్రయవిక్రయాలు పెరగాల్సి ఉంది. మార్చి నెలలో కరోనా రావడంతో దాదాపు మూడు, నాలుగు నెలలు క్రయవిక్రయాలు జరగలేదు. అయితే తాజాగా భూముల రిజిస్ట్రేషన్లు విశాఖలో పెరిగాయి. ఇప్పుడు విశాఖలో భూములు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విశాఖ నగరంతో పాటు దాని శివారు ప్రాంతాల్లోనూ భూముల కొనుగోళ్లకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఇక విశాఖ సిటీలో అయితే చదరపు గజం ధర లక్ష వరకూ పలుకుతుండటం విశేషం. జులై నెల నుంచే రిజిస్ట్రేషన్లు విశాఖలో పెరిగాయి. ఒక్క ఆగస్ట్ నెలలోనే దాదాపు ఐదు వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. విశాఖ చుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల క్రయ విక్రయాలు పెరగడంతో ప్రభుత్వ ఆదాయం కూడా పెరిగింది. రానున్న కాలంలో విశాఖలో భూముల ధరలు మరింత పెరుగుతాయని అంచనా ఉంది. ఇప్పుడు అమరావతి కంటే విశాఖలోనే భూముల క్రయ విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. విశాఖ రాజధానిగా ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకంతోనే భూముల క్రయ విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెబుతున్నారు

## నాలుగు లేన్లుగా అభివృద్ధి

అనంతపురం, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)రాష్ట్రంలో రోడ్ల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణకు సిద్ధమైంది. బ్యాంక్ ఆఫ్ బరోడా రాష్ట్రానికి రూ.2 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సమ్మతించడంతో అందుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో దాదాపు 9 వేల కి.మీ. మేర రోడ్ల మరమ్మతుల కోసం రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ(ఆర్డీసీ) కొన్ని నెలల కిందట టెండర్ల ప్రక్రియ చేపట్టింది. బ్యాంకు నుంచి రుణ సాయంతో ఈ పనులు చేపట్టాలని నిర్ణయించింది. రోడ్ సెస్ ద్వారా సమకూరే నిధులతో ఆ రుణాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. దాంతో రోడ్‌సెస్ నిధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎస్క్రో ఖాతాను గ్యారంటీగా చూపి.. రుణాల కోసం ఆర్డీసీ వివిధ బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుకొచ్చింది. ఆ బ్యాంకుతో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు జరిపిన చర్చలు ఫలించాయి. మొత్తం 9 వేల కి.మీ మేర.. రూ.2,205 కోట్లతో మరమ్మతులు చేసేందుకు ఆర్డీసీ సన్నాహాలు వేగవంతం చేసింది. అందుకోసం పిలిచిన టెండర్ల ప్రక్రియను ఓ కొలిక్కి తెచ్చే పనిలోపడింది. ఇప్పటికే 33% పనులకు కాంట్రాక్టర్లు బిడ్లు వేశారు. ప్రస్తుతం బ్యాంకు రుణం మంజూరు కావడంతో మిగిలిన 67% పనులకూ కాంట్రాక్టర్లు ఆసక్తి చూపుతారు. దీంతో మొత్తం టెండర్ల ప్రక్రియను త్వరలోనే ఖరారు చేయనున్నారు. ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని ఆర్డీసీ ఎండీ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను అనుసంధానిస్తూ మెరుగైన రోడ్ కనెక్టివిటీని అభివృద్ధి చేయనున్నారు. మొత్తం రూ.7,392 కోట్లతో 528 కి.మీ. మేర నాలుగు ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లను రూపొందించేందుకు కన్సల్టెన్సీలను నియమించారు. అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టి వచ్చే ఏడాది పనులు పూర్తి చేయాలన్నది ప్రణాళిక. వైఎస్సార్ జిల్లా మైదుకూరు నుంచి బద్వేలు మీదుగా నెల్లూరు వద్ద చెన్నై?కోల్‌కతా జాతీయ రహదారితో అనుసంధానిస్తూ 149 కి.మీ. మేర నాలుగు లేన్ల రహదారిని అభివృద్ధి చేస్తారు. అందుకోసం రూ. 2,086 కోట్లతో ప్రతిపాదనలకు ఎన్‌హెచ్‌ఏఐ ఆమోదం తెలిపింది. అనంతపురం నుంచి మైదుకూరు వరకు 154 కి.మీ. మేర నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి రూ. 2,156 కోట్లతో ప్రతిపాదనలకు ఎన్‌హెచ్‌ఏఐ ఆమోదం తెలిపింది. కర్నూలు నుంచి డోర్నాల వరకు 131 కి.మీ నాలుగు లేన్ల రహదారి నిరి?మస్తారు. ఇందుకోసం రూ.1,834 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. చిత్తూరు జిల్లాలో మదనపల్లి నుంచి తిరుపతి వరకు 94 కి.మీ.మేర నాలుగు లేన్ల రహదారిని రూ. 1,316 కోట్లతో నిరి?మస్తారు.

## టీడీపీలో ఎందుకిలా



విజయవాడ, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)గోరంట్లచ్చయ్య చౌదరి పార్టీకి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అలాగే ఎంపీ కేశినేని నాని కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని చెప్పారు. తాను తన కుటుంబ సభ్యులు వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంటామని చంద్రబాబుకు నేరుగా కేశినేని నాని చెప్పేసి వచ్చారు. అయితే తెలుగుదేశం పార్టీ హైకమాండ్ కేశినేని నాని విషయంలో సీరియస్ గా లేదా? కేశినేని పోటీ చేయకపోయినా పెద్దగా ఫరక్ పడదని భావిస్తుందా? అంటే అవుననే అంటున్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పార్టీకి రాజీనామా చేస్తాననగానే చంద్రబాబు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆయనకు ఫోన్ చేసి మాట్లాడారు. ఆయనను బుజ్జగించడం కోసం త్రీమెన్ కమిటీని కూడా నియమించారు. పలు దఫాల చర్చల తర్వాత గోరంట్ల బుచ్చయ్య చౌదరి తన రాజీనామా ఆలోచనను విరమించుకున్నారు. ఇక్కడ గోరంట్ల, కేశినేని నాని డిమాండ్లు ఒకటే అయినా చంద్రబాబు స్పందన మాత్రం వేరేలా ఉంది. నిజానికి గోరంట్ల బుచ్చయ్య చౌదరి తనకు రాజకీయంగా అడ్డంపడుతున్న ఆదిరెడ్డి కుటుంబాన్ని కంట్రోల్ చేయాలని కోరారు. తాను చెప్పిన వారికి పార్టీ పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గోరంట్ల డిమాండ్లకు చంద్రబాబు అంగీకరించారు. ఫలితంగా బుజ్జగింపులతో బుచ్చయ్య చౌదరి దారికి వచ్చారు. ఇక కేశినేని నాని డిమాండ్ కూడా దాదాపు అటువంటిదే. తనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పరోక్షంగా కోరారు. తనపై బహిరంగ విమర్శలు చేసిన బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావులపై చర్యలు తీసుకోవాలని కేశినేని నాని డిమాండ్. అది చంద్రబాబుకు సాధ్యపడదు. ఇద్దరూ బెజవాడకు ముఖ్యమైన నేతలు. కేశినాని నాని ఒక్కరి కోసం ఇద్దరు ముఖ్యనేతలను వదులుకునేందుకు చంద్రబాబు సిద్ధంగా లేరు. దీంతోనే కేశినేని నాని విషయంలో చంద్రబాబు పెద్దగా హడావిడి చేయలేదంటున్నారు. కొందరు కమ్మ సామాజికవర్గం నేతలను చంద్రబాబు కేశినేని నాని వద్దకు పంపి బుజ్జగింపు చర్యలు చేపడతారని మాత్రం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## మంగళగిరిలో మటన్ మాఫియా



గుంటూరు, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)మటన్ అంటే ఇష్టపడని నాన్‌వెజ్ ప్రియులు ఉండరు. ముక్కలేనిదే నోట్లో ముక్కదిగదంటూ భీష్మించేవారు కూడా ఉంటారు. అయితే ఎంతో ఇష్టంగా మీరు తినే మటన్ అసలు ఎక్కడ నుండి సరఫరా అవుతుందో ఎప్పుడైనా గుర్తించారా?.. ఆ మటన్ తింటే మీరు మటాష్ అని మీకు తెలుసా?..మటన్ బిర్యాని, మటన్ సూప్, మటన్ కుర్మ ఇలా మటన్‌తో చేసిన వంటకాల పేర్లు వింటేనే ఎవరికైనా నోరురాల్సిందే. ఆదివారం వచ్చిందంటేచాలు చాలమంది ఇళ్లలో మటన్ కూర వాసన గుమగుమలు ఆడాల్సిందే. అయితే, మనం ఎంతో ఇష్టంగా తినే మటన్ ముక్క.. మన ఆరోగ్యాన్ని నిలువునా ముంచేస్తుంది. అవును.. హోటల్స్, దాబాల్లో లొట్టలు వేసుకునే తినే నాన్‌వెజ్ వంటకాలకు మటన్ ఎక్కడినుండి వస్తుందోఎప్పుడైనా ఆరా తిరసారా?.. అసలు ఆ నాన్‌వెజ్ ఎంత సేఫ్?.. ఎంత తాజా?.. అనేది ఎప్పుడైనా గుర్తించారా? అయితే గుంటూరు జిల్లా మంగళగిరి కబేళ కేంద్రగా జరుగుతున్న దందా వివరాలు తెలిస్తే షాక్ అవుతారు. అసలు ఏం జరుగుతుందనేది తెలుసుకునేందుకు.. మంగళగిరిలోని బాపిస్టపేటకు రెస్టారెంట్స్‌లో అమ్మేందుకు బీఫ్ కావాలని అడగడంతో.. అక్కడున్న వ్యాపారులు తామంటే తాము పంపిణీ చేస్తామని ముందుకు వచ్చారు. చాలా మంది తమ వద్ద బీఫ్ కొనుకోలు చేసి అందులో మటన్‌ను కలిపి మటన్ బిర్యానీ కింద అమ్మేస్తారాని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి విజయవాడ, చెన్నై, హైదరాబాద్ లాంటి మహానగరాలకు బీఫ్ సరఫరా అవుతోందని చెప్పుకొచ్చారు. అలా సరఫరా చేసిన బీఫ్‌ను పెద్ద పెద్ద రెస్టారెంట్లలో మటన్ బిర్యానీలో కలిపి అమ్మేస్తుంటారని చెప్తున్నారు. ఇలా రోజుకు ఒక్కో దుకాణంలో 150 కేజీల బీఫ్ మాంసాన్ని రెస్టారెంట్లకు అమ్మేస్తున్నారట. మహానగరాల నుంచి వచ్చిన రెస్టారెంట్ వ్యాపారులు.. బీఫ్, ఆవు మాంసాన్ని కొనుగోలు చేసి తీసుకువెళుతుంటారు. రెస్టారెంట్లలోని ధమ్ బిర్యానీలో కలిపి విక్రయించేందుకు తీసుకువెళున్నారని బీఫ్ వ్యాపారులు చెప్తున్నారు. మటన్ బిర్యానీలో బీఫ్‌ను అనుమానం రాకుండా ఎలా కలపాలో కూడా వ్యాపారులే వివరించారు. బీఫ్ తినేవారు పెద్ద పెద్ద ముక్కలు తీసుకువెళ్తారని.. అలా కాకుండా మటన్‌లో కలిపేందుకు లేత దూడలు, ఆవుల నుండి తీసిన లేత మాంసాన్ని చిన్న ముక్కలు కట్ చేసి ఇస్తామని అంటున్నారు. అలా చేస్తే మటన్ తినే వారికి అందులో బీఫ్ కలిపినట్టు అనుమానం రాదని చెప్పారు. ఇదిలాఉంటే.. మటన్ పేరుతో విచ్చలవిడిగా జరుగుతున్న బీఫ్ అమ్మకాలపై అధికారుల నిఘా కరువైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపెచ్చు.. ఇళ్ల మధ్యలోనే ఎలాంటి అనుమతులు లేకుండా అపరిశుభ్రమైన వాతావరణంలో యథేచ్ఛగా బీఫ్ అమ్మకాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధికి పది దుకాణాల చప్పున ఏర్పాటు చేసి చనిపోయిన ఆవులు, గేదెల మాంసాన్ని కూడా విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు స్థానికులు. ఇది ఒక్క మంగళగిరి అనే కాకుండా మహానగరాలకు కూడా సరఫరా చేస్తుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. అలా కొనుకోలు చేసిన బీఫ్‌ను తిన్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. మరి విచ్చలవిడిగా సాగుతున్న మాంసం దందాపై అధికారులు ఏం తీసుకుంటున్నారు? ఈ దందాను అరికట్టి ప్రజల ప్రాణాలను ఎలా కాపాడుతారో వేచి చూడాలి. ఇక ఈ వ్యవహారంపై మంగళగిరి అడిషనల్ కమిషనర్ వివరణ కోరగా స్పందించారు. కల్తీ మాంసం అమ్మకాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని మంగళగిరి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ హేమామాలిని చెప్పారు. బీఫ్ అమ్మకాలకు నగరంలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. బీఫ్ స్లాటర్ హౌస్‌లు పట్టణంలో లేవని, మటన్ స్లాటర్ హౌస్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. కల్తీ మాంసం అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు దాడులు చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కల్తీ మాంసం అమ్మితే వారి లైసెన్స్‌లు కూడా రద్దు చేస్తున్నామని చెప్పారు.

## వివేక హత్య కేసులో పెద్ద తలకాయలు మిస్

కడప, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో చిక్కుముడులు వీడుతున్నాయి. వివేకా హత్యకు గల కారణాలు ఇంకా తెలియక పోయినప్పటికీ నిందితులెవరన్న దానిపై స్పష్టత వచ్చింది. వివేకానందరెడ్డిని హత్య చేసింది ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లని ప్రస్తుతం సీబీఐ అధికారులు తేల్చారు. వారితో పాటు ఈ హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై సీబీఐ అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై కూడా త్వరలో స్పష్టత వస్తుందని సీబీఐ అధికారులు చెబుతున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు రెండేళ్లు కావస్తుంది. 2019 మార్చి 15వ తేదీ వివేకా హత్య జరిగింది. వివేకాను ఆయన ఇంటిలోనే అత్యంత కిరాతకంగా దుండగులు హత్య చేసిన సంగతి తెలిసిందే. గత మూడు నెలల నుంచి సీబీఐ అధికారులు అనేక మంది అనుమానితులను ప్రశ్నించారు. వీరిలో ఇప్పటికే నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితులుగా ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లని సీబీఐ అధికారుల విచారణలో వెల్లడయింది. ఉమాశంకర్ రెడ్డిది ఈ హత్యకేసులో ప్రధాన పాత్రగా సీబీఐ అధికారులు అనుమానిస్తున్నారు. కడప జిల్లా సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామానికి చెందిన ఉమాశంకర్ రెడ్డి వివేకానందరెడ్డి పీఏ జగదీశ్వర్ రెడ్డికి సోదరుడు. ఉమాశంకర్ రెడ్డి పులివెందులలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మహాశివగంగ భవానీ పేరుతో పాలడెయిరీని నిర్వహిస్తున్నారు. వివేకా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలే ఉన్నాయి. హత్య జరిగిన రోజు రాత్రి ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్ లు హత్య జరిగిన రోజు ముందు రాత్రి బైక్ పై వివేకానందరెడ్డి ఇంటికి వచ్చినట్లు గుర్తించారు. వివేకా హత్య జరిగిన అనంతరం హత్యకు ఉపయోగించిన గొడ్డలిని కూడా వారు తీసుకెళ్లారు. వీరిని విచారించిన అనంతరం సీబీఐ అధికారులు హత్యకు ఉపయోగించిన గొడ్డలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివేకానందరెడ్డి డ్రైవర్ దస్తగిరి, మున్నాల ప్రమేయం కూడా ఇందులో ఉన్నట్లు తెలిసింది. హత్యకు గల కారణాలు తెలియకరాకపోయినా హత్య చేసింది వీరేనన్న కన్ క్లూజన్ కు సీబీఐ వచ్చింది.

## గ్రామాల్లోనే ధాన్యం కొనుగోళ్లు

నెల్లూరు, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)గ్రామాల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు రైతు భరోసా కేంద్రాలను వినియోగించాలని నిర్ణయించింది. ఈ ఏడాది రైతు భరోసా కేంద్రాల ద్వారానే విత్తనాలు, ఎరువులు అందించారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఇక నుంచి ధాన్యం కొనుగోలు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారానే చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. పంటల గిట్టుబాటు ధర కల్పించడం, వ్యవసాయోత్పత్తుల కొనుగోలు తదితర బాధ్యతలను ప్రభుత్వం జెసిలకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు త్వరలోనే విధి విధానాలు వెలువడనున్నాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో రైతుల నుంచి నేరుగా ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వెలుగు, పౌరసరఫరాలశాఖ, డిసిఎంఎస్, డిసిసిబిల ఆధ్వర్యంలో ఏటా కొనుగోలు చేసేవారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు ఏకమై ధాన్యం కొనుగోలు చేయకుండానే ఆన్‌లైన్‌లో లెక్కలు చూపించి, అక్రమాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూశాయి. దీంతో నిజమైన రైతుల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈనేపథ్యంలోనే రైతులు రోడ్డెక్కి ఆందోళనలు సైతం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. వైసిపి అధికారంలోకొచ్చిన తర్వాత కూడా ఇదే పద్ధతిని కొనసాగించారు. గతేడాది కూడా ధాన్యం సేకరణలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈనేపథ్యంలో ఈసారి రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ బాధ్యతలను ప్రభుత్వం జెసిలకు అప్పగించింది. ఇప్పటికే పాలనా సౌలభ్యం కోసం జిల్లాకు ఇద్దరు చొప్పున జెసిలను నియమించిన విషయం తెలిసిందే. స్థానిక పరిస్థితులను బట్టి, అక్కడ పండే వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు కల్పించే బాధ్యత ఇక నుంచి జెసిలదే కావడంతో కొనుగోళ్లలో కీలకంగా వ్యవహరించనున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్న నిర్ణయాన్ని రైతులు, రైతు సంఘాలు స్వాగతిస్తున్నప్పటికీ దీని అమలుపై అనేక సందేహాలు వ్యక్తమౌతున్నాయి. జిల్లాలో 1,105 గ్రామాలకు ఇప్పటికి కేవలం 356 గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంకా 749 గ్రామాల్లో కేంద్రాలు నిర్మాణాల్లోనే ఉన్నాయి. ఖరీఫ్ ధాన్యం అందేసరికి, అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు సిద్ధం కావాల్సి ఉంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన మౌలిక వసతులు, సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉంది. మరోవైపు పట్టణాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో ఆయా ప్రాంతాల్లో పండిన ధాన్యాన్ని ఎలా కొనుగోలు చేస్తారన్నదానిపై స్పష్టతలేదు. అధికారులు మాత్రం త్వరలో వీటిపై విధి విధానాలు వెలువడనున్నాయని చెబుతున్నారు.

## నష్టాల్లో మొక్కజొన్న రైతులు

విజయనగరం, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)ప్రకృతి వైపరీత్యాలకు ఏటా రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోతున్నారు. రైతే దేశానికి వెన్నెముక అంటున్న మన పాలకులు ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవడంలో ముందుకు రావడం లేదు. మొక్కజొన్న పంట చేతికొచ్చినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడమే అందుకు నిదర్శనం. మరోవైపు వర్షాలతో పంట దిగుబడి తగ్గడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పాచిపెంట మండలంలో 3968 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగవుతోంది. ఈ ఏడాది ఆగస్టులో పూర్తిగా వర్షాలు కురవకపోవడం వల్ల మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో గత ఏడాది ఖరీఫ్‌తో పోలిస్తే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల సగానికి సగం పంట దిగుబడి తగ్గిపోయింది. గత ఏడాది బయట మార్కెట్లో క్వింటా మొక్కజొన్న రూ.2 వేల నుంచి రూ. 2200 వరకు అమ్మకాలు జరిగాయి. దీనికితోడు ప్రభుత్వం కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ.1760 మద్దతు ధర ప్రకటించింది. ఈ ఏడాది దానికి భిన్నంగా వర్షాభావ పరిస్థితులతో పంట సగానికి సగం దిగుబడి తగ్గి పోగా, బయట మార్కెట్లో క్వింటా ధర రూ.1100 నుంచి 1200 వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. దీనికితోడు ఇటీవల కురుస్తున్న వర్షాలతో చేతికి వచ్చిన పంట తడిచి మొక్కలు నాటుతోంది. దీంతో పంట కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇటువంటి సమయంలో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పూర్తిగా నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# రాజులకు కష్ట కాలమేనా

ఏలూరు, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)వైసీపీ కోరి మరి ఒక సామాజిక వర్గానికి చెడ్డ అవుతోందా అన్న చర్చ అయింది. ఏపీ రాజకీయాలలో రాజులకు ప్రత్యేక స్థానం ఉంది. వారు ముఖ్యమంత్రి పదవిని తప్ప కీలక మంత్రిత్వ శాఖలు ఎన్నో చేశారు. అలాగే రాష్ట్ర రాజకీయాలలో కీలకంగా ఉంటూ వస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ రాజులను సమాదరించింది. అలాగే తెలుగుదేశం కూడా వారిని గుర్తించి గౌరవించింది. కొత్తగా వచ్చిన వైసీపీలో పేరు మోసిన నాయకులు లేరు. ఇక ఉన్న వారిలో నర్సాపురం ఎంపీ రెబెల్ గా మారిపోయారు. దానికి తోడు అన్నట్లుగా విజయనగరం రాజు పూసపాటి అశోక్ గజపతిరాజుతో వివాదం పెట్టుకున్నారు. ఇక మిగిలిన రాజులతో కూడా వైసీపీ ఏలికలు సవ్యంగా వ్యవహరిస్తున్నారా అన్నదే చర్చ. విశాఖకు రాజకీయ జిల్లా అయిన అనకాపల్లిలో ఆయన దిగ్గజ నేత. వారు వీరూ కాదు, ఏకంగా ద్రోణంరాజు సత్యనారాయణనే ఢీ కొట్టిన చరిత్ర ఆయనది. కాంగ్రెస్ తరఫున ఒకసారి, ఇండిపెండెంట్ గా మరోసారి అనకాపల్లి నుంచి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలు అయిన ఆ రాజు గారి పేరు దంతులూరి దిలీప్ కుమార్. ఎపుడు ఎన్నికలు జరిగినా టీడీపీకి చుక్కలు చూపించే దంతులూరి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో ఆ పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారు. అలాంటి పెద్దాయనకు అతి చిన్న పదవి ఇచ్చి వైసీపీ అగ్ర నేతలు అవమానించారని ఆయన అభిమానులే కాదు, ఆయనంటే ఎవరో తెలిసిన వారు కూడా బాధపడుతున్నారు.ఇపుడు వయసు మీద పడి ఆయన కొంత తగ్గి ఉండవచ్చు. కానీ ఆయన పులిలా రాజకీయాలు చేశారని అంతా చెబుతారు. వైఎస్సార్ కి అత్యంత సన్నిహితుడిగా దిలీప్ కుమార్ మెలిగారు. అనకాపల్లి షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గా తొడగొట్టి మరీ గెలిచిన రాజు గారిని వైసీపీ ప్రభుత్వం క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడాన్ని అనుచరులు అసలు తట్టుకోలేకపోతున్నారు. ఎవరడిగారు ఈ పదవులు అంటూ ఆయన అనుచరులు మండిపోతున్నారు.నామినేటెడ్ పదవుల పంపిణీలో తమకు అన్యాయం జరిగిందని అని చాలా మంది గగ్గోలు పెడుతున్నారు. సీనియర్ నేతల సేవలు ఎలా వాడుకోవాలో వైసీపీ అగ్రనాయకత్వానికి అసలు తెలియడం లేదని కూడా గుస్సా అవుతున్నారు. ఎమ్మెల్యే స్థాయి నేతలను తెచ్చి కొత్తగా నాయకులు అవుతున్న వారి సరసన పెట్టడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే పార్టీలో ఎవరు ఉండరని కూడా అంటున్నారు. రాజకీయాల కోసం తమ ప్రతిష్ట కోసం సర్వం పోగొట్టుకున్న దంతులూరి వంటి వారికి ఇస్తే ఏ ఎమ్మెల్సీ పదవో ఇస్తే సబబు అన్న మాట అయితే ఉంది. మరి అసలే వైసీపీ రోజులు బాగాలేక రాజులతో పేచీలు వస్తున్నాయా అన్న చర్చ అయితే పార్టీకిలో ఉంది మరి. దీనిని సరిచేసుకోవాల్సింది అగ్ర నాయకత్వమే

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రెడ్ క్రాస్ చైర్మన్

నెల్లూరు అక్టోబరు 6, (న్యూస్ పల్స్) నెల్లూరు రెడ్ క్రాస్ నందు చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. చంద్ర శేఖర్ రెడ్డి , చెప్పులు కుట్టు వారు, చిత్తు కాగితాలు ఏరుకునే వారి కుటుంబాలను గుర్తించి, వారికి ఉచితంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో చెప్పులు కుట్టు వారు మరియు చిత్తు కాగితములు ఏరుకునే వారు ,ఆర్థికంగా ఇబ్బందులకు గురై వారి కుటుంబాలను నడుపుకొనుటకు ఇబ్బందులకు గురైనట్లు తెలుసుకున్నాము. అటువంటి కష్ట కాల సమయంలో జాన్ హోప్కిన్స్ యూనివర్సిటీ వారి సౌజన్యంతో చెప్పులు కుట్టు వారు , చిత్తు కాగితాలు కాగితములు ఏరుకునే వారికి ఉచితంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నన్నారు. ఇదే విధంగా గతంలో కోవిడ్ ఫ్రంట్ లైన్ వారియర్స్ కు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగినది అని తెలియచేశారు. లాక్ డౌన్ సమయంలో ఉచితంగా నాణ్యమైన 55,000 భోజనాలు, బట్టలు, దుప్పట్లు, సబ్బులు, బ్రష్ లు, టూత్ పేస్ట్ లు, షాంపూలు 73 రోజుల పాటు 4 వివిధ పునరావాస కేంద్రాలలో పంపిణీ చేయటం జరిగిందని తెలియచేసారు. ఇదే కాకుండా జిల్లా రెడ్ క్రాస్ నూతన కమిటీ వచ్చినప్పటి నుండి వివిధ సేవ కార్యక్రమములు చేయటం జరుగుతోందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు గునపాటి ప్రసాద్ రెడ్డి, యడవలి సురేష్, దాసరి రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు జిల్లా శాఖ కింద వున్న ప్రాజెక్టు కన్వీనరు బి.వెంకు రెడ్డి, రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నానికి దూరమవుతున్న సామాజిక వర్గం

విజయవాడ, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)ఇప్పుడు మంత్రి పేర్ని నాని కాపులకు శత్రువుగా మారారా? నానిని కాపులకు దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అంటే అవునను అంటున్నారు. పేర్ని నానికి, పవన్ కల్యాణ్ కు మధ్య జరిగిన మాటల యుద్ధంలో పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను అందిపుచ్చుకుని ఆయన కాపులను దూషించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తాను జగన్ పాలేరు అని చెప్పడాన్ని కూడా సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం చేస్తున్నారు.మంత్రి పేర్ని నాని ఇటీవల పవన్ కల్యాణ్ కు, తనకు మధ్య జరిగిన మాటల యుద్ధంలో కొంత గీత దాటి మాట్లాడారు. పవన్ కల్యాణ్ పేర్ని నానిని ఉద్దేశించిన వ్యాఖ్యలతో పాటు, వైసీపీ మంత్రులను కుక్కలతో పోల్చడంతో పేర్ని నాని పవన్ కల్యాణ్ పార్టీ నేతలను పందులతో పోల్చారు. అంతవరకూ బాగానే ఉన్నా కాపు కులం గురించి అభ్యంతరకరంగా పేర్ని నాని చేసిన వ్యాఖ్యలనే ఇప్పుడు విపక్షాలు హైలెట్ చేస్తున్నాయి.ప్రధానంగా జనసైనికులు సోషల్ మీడియాలో పేర్ని నాని వ్యాఖ్యలను వైరల్ చేస్తున్నారు. అలాగే టీడీపీ నేత వంగవీటి రాధా సయితం పేర్ని నాని వ్యాఖ్యలను తప్పుపట్టారు. అడ్డదారుల్లో వచ్చిన వారే సొంత కులాలను విమర్శిస్తారని, కొందరికి సొంత కులాలను విమర్శించడం ఫ్యాషన్ అయిపోయిందని వంగవీటి రాధా చేసిన వ్యాఖ్యలు పేర్ని నానిని ఉద్దేశించి చేసినవే. టీడీపీ కాపు సామాజికవర్గం నేతలు కూడా పేర్ని నాని వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.కానీ పేర్ని నాని మాత్రం తాను కులాన్ని దూషించలేదని, తనను తాను తిట్టుకోవడంలో అలా అర్థమయిందని చెబుతున్నారు. తాను ఎప్పటికీ జగన్ కు పాలేరునేనని ఆయన చెబుతున్నారు. మొత్తం మీద గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే పేర్ని నానిని కాపు సామాజికవర్గానికి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పకతప్పదు. ఇటు టీడీపీ, అటు జనసేన సోషల్ మీడియాలో ఆయన కామెంట్స్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పెద్దయెత్తున పోస్టులు పెడుతున్నారు.

# దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన నేతలు

విజయవాడ అక్టోబరు 6, (న్యూస్ పల్స్) ఇంద్రకిలాద్రీలో దసరా ఉత్సవ ఏర్పాట్లను జనసేన పార్టీ నేతలు బుధవారం పరిశీలించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి చేసే అవినీతి కార్యక్రమాలు వల్లే దసరాలో ప్రతి ఏడాది దుర్గ గుడి పై అపశృతులు జరుగుతున్నాయి. దసరా ఉత్సవాలు కి ఒక రోజు ముందు అంతరాలయంలో కరెంట్ షాక్ తగిలి ఎలక్ట్రీషియన్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. అవధూత స్వామి ని దర్శించు కోకుండా కొండపై మూసివేసినందున ఈ ఘటన జరిగిందని దుర్గ గుడి పై అందరూ చర్చించుకుంటున్నారు దీనికి కారణం ఈఈ భాస్కర్. ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం పండితులను స్థపతులును సంప్రదించకుండా ఇటువంటి నిర్ణయాలు చేస్తున్నారు. ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు అనేకచోట్ల ఇంతవరకు పట్టాలు వేయలేదు ఉచిత దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించరా డబ్బున్నవారికే అన్ని సౌకర్యాలు కల్పిస్తారా? .ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సామాన్య భక్తులను కొండపైకి తీసుకువచ్చేలా గా చర్యలు తీసుకోవాలి. వివిఐపిల కార్లనుమరియు ప్రైవేటు వ్యక్తుల కార్లను కొండపైకి అనుమతించడం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయి. మామిడి తోరణాలు అలంకారానికి కూడా అమ్మ నేర్చుకోలేదా అధికారులకు సిగ్గుందా? దసరా ఉత్సవాల శోభ కోసం ఇంత వరకు మామిడితోరణాలు అలంకరించ కపోవడం పై వీరికి అమ్మ పై ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. కాంట్రాక్టర్లు దోచుకు పెట్టడం పై ఉన్న శ్రద్ధ అమ్మకు మామిడితోరణాలు కట్టించడం పై మాత్రమే అధికారులకు లేదు. కే.ఎల్ టెక్నికల్ శానిటేషన్ విభాగం అక్రమంగా 18 నెలల నుంచి కొనసాగిస్తూ నేడు మరల దసరా ఉత్సవానికి రోజుకు 400 మంది చొప్పున ఈ పది రోజులకి 20 లక్షల రూపాయల అక్రమ కాంట్రాక్ట్ కట్టబెట్టడం ఎందుకు వేరే ఎవరికైనా ఇవ్వచ్చు కదా బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్ , అమ్మవారికి మొబైల్ క్యాంటీన్ కాంట్రాక్ట్ పాడి 50 లక్షల రూపాయలు చెల్లించకుండా ఎగ్గొట్టిన ఈ జొన్నలగడ్డ రమేష్ కుమార్ అనే కాంట్రాక్టర్కు, దసరా ఉత్సవానికి వచ్చే అధికారులకు ఉచితంగా వండి ఇవ్వగలరా? పచారీ సరుకుల అన్నీ దేవస్థానం వారు ఇస్తారు ఇతను ఉచితంగా వండి వార్చి ఇవ్వడం వెనక కుట్ర ఉంది పచారి సరుకులను కొట్టయడానికి ఇదంతా ? ఎన్ని లక్షల రూపాయలు పోతాయో. మల్లాది విష్ణు ఈ జొన్నలగడ్డ రమేష్ కుమార్ ని సిఫార్ చేస్తూ లేఖఇచ్చారు అదే చేత్తో 68 లక్షల రూపాయలు చెల్లించమని కూడా తమరు ఒక లేఖ జారీ చేసి అమ్మవారికి నష్టం రాకుండా చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. టెండర్లు పిలిచి తర్వాత ఉచిత డ్రామా ఏంటి 50 లక్షల రూపాయలు ఎగ్గొట్టి కాజేసేందుకు ఇదొక పన్నాగం ఎమ్మెల్యే మల్లాది విష్ణు దీనిపై సమాధానం చెప్పాలి. కలెక్టర్ నివాస్, పోలీస్ కమిషనర్ బత్తిని శ్రీనివాస్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ సమన్వయంతో సమర్థవంతంగా దసరా ఉత్సవాలు నిర్వహించాలని కోరుతున్నామని అన్నారు.

## విశాఖలో బాలిక అనుమానాస్పద మృతి

విశాఖపట్నం అక్టోబరు 6 (న్యూస్ పల్స్) నగరంలోని అగనంపూడి సమీపంలో శనివాడలో ఆదిత్య అపార్ట్మెంట్ వాచ్మెన్ కుమార్తె ఎనిమిదో తరగతి చదువుతున్న పంద్రంకి పావని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గత రాత్రి 9 గంటలు నుంచి కుమార్తె కనబడకపోవడంతో తల్లిదండ్రులు గాలించగా తాము నివాసముంటున్న పక్క అపార్ట్మెంట్లో కుమార్తె శవమై కనిపించింది. అపార్ట్మెంట్ నాల్గవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై దువ్వాడ పోలీసులు అన్వేషిస్తున్నారు.

## జాతీయ పార్టీలు సై

కడప, అక్టోబరు 6 (న్యూస్ పల్స్)కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయంగా కన్పిస్తుంది. అభ్యర్థిని ఖరారు చేయాల్సి వస్తుంది. ఇంకా నామినేషన్ కు రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో కాంగ్రెస్ నేతలు అభ్యర్థి ఎంపికపై ఈరోజో, రేపో ఒక స్పష్టత ఇచ్చే అవకాశముంది. బద్వేల్ ఉప ఎన్నికల్లో బీజేపీ తాను బరిలో ఉంటానని చెబుతుండటంతో, కాంగ్రెస్ కూడా పోటీకి దిగే అవకాశాలే కన్పిస్తున్నాయి. అంటే బద్వేల్ లో ప్రధాన పార్టీలైన టీడీపీ, జనసేన తప్పుకున్నా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు కన్పించడం లేదు.ఉప ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలకు ఒక స్పష్టమైన విధానం ఉంది. వారు సంప్రదాయాలను పక్కన పెట్టేస్తారు. గతంలోనూ కాంగ్రెస్ తిరుపతి, నందిగామకు జరిగిన ఉప ఎన్నికల్లో బరిలోకి దిగింది. తిరుపతిలో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరమణ ఆకస్మింగా మృతి చెందడంతో ఎన్నిక రాగా, ఆయన సతీమణి సుగుణమ్మపై కాంగ్రెస్ పోటీకి దింపింది. ఆ ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయకపోయినా ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. అయినా భారీ మెజారిటీతోనే సుగుణమ్మ విజయం సాధించింది.రాష్ట్ర విభజన తర్వాత జరిగిన నందిగామ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పోటీకి దింపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు మృతి చెందడంతో ఆయన కుమార్తె తంగిరాల సౌమ్యచేత టీడీపీ పోటీ చేయించింది. అప్పుడు కూడా వైసీ?పీ సంప్రదాయాలను గౌరవించి పోటీకి దూరంగా ఉంది. కాంగ్రెస్ మాత్రం తమ అభ్యర్థిని బరిలోకి దింపింది. ఎన్నికను జరపాల్సి వచ్చింది. ఇలా కాంగ్రెస్ ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా అభ్యర్థులను బరిలోకి దింపుతూ ఏకగ్రీవానికి అడ్డుకట్ట వేస్తుంది.ఇప్పుడు బద్వేలు ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే అక్కడ అభ్యర్థి ఎంపిక కోసం షేక్ మస్తాన్ వలిని కన్వీనర్ గా నియమించింది. గతంలో ఇక్కడ మూడుసార్లు గెలిచింది. 2004, 2009 ఎన్నికల్లోనూ గోవిందరెడ్డి, కమలమ్మ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచారు. కమలమ్మ ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయి. వైసీపీ ఏకగ్రీవానికి ప్రయత్నం చేస్తుంది. అయితే కాంగ్రెస్ మాత్రం బరిలో ఉండేందుకే ప్రయత్నిస్తుంది

## జాతీయ రహదారిలో దోపిడీ నిందితులు అరెస్టు

**దాదాపు 39 లక్షల విలువైన సామగ్రి రికవరీ**

అనంతపురం గత నెల 12 న పెనుకొండ మండలం గుట్టురూ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద,బెంగళురూ నుండి హైదరాబాద్ కు బ్యాటరీలు,కాపర్ వైర్ లోడుతో వెళ్తున్న ఐచర్ ని దుండగులుకారుతో అడ్డగించి దారి దోపిడి చేసిన విషయం తెలిసిందే. బ్యాటరీ కంపెనీ యజమాని ఫిర్యాదుతో రంగం లొకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసారు. డియస్పీ రమ్య పర్యవేక్షనలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో సోమందేపల్లీ, కియా యస్ ఐ లు సిబ్బంది దుండగులను పట్టుకున్నారు. దొంగతనానికి గురైన సొమ్ముని రికవరీ చేసారు.

# పెరగని ట్రంప్ ఆస్తులు




న్యూయార్క్, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కాలం కలిసిరావడం లేదు. గత ఏడాది చివర్లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిచెందిన రియల్ ఎస్టేట్ దిగ్గజం ట్రంప్ ఆస్తులు విలువ గత కొన్నేళ్లుగా ఏ మాత్రం పెరగడం లేదు. అమెరికాలోని 400 మంది అత్యంత సంపన్నుల జాబితాలో డొనాల్డ్ ట్రంప్‌కు చోటు దక్కలేదు. అమెరికా సంపన్నులతో విడుదలైన 'ఫోర్బ్స్ 400' (ఈనీతీఎవబ 400) జాబితాలో ట్రంప్ చోటు కోల్పోవడం గత 25 ఏళ్లలో ఇదే తొలిసారి. గత ఏడాదికాలంలో ట్రంప్ ఆస్తుల విలువ ఏ మాత్రం పెరగలేదని ఫోర్బ్స్ వెల్లడించింది. ఏడాది క్రితం ఆయన మొత్తం ఆస్తుల విలువ 2.5 బిల్లియన్ డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు అది యధాతథంగా ఉన్నట్లు తెలిపింది.అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టినప్పటి నుంచి ఫోర్బ్స్ 400 జాబితాలో డొనాల్డ్ ట్రంప్ ర్యాంకు దిగజారుతూ వచ్చింది. ట్రంప్ ఆస్తుల విలువ పెరగకపోవడానికి కరోనా పాండమిక్ కూడా ఓ కారణంగా ఫోర్బ్స్ విశ్లేషించింది. ఫోర్బ్స్ 400 జాబితాలో చోటు దక్కించుకునేందుకు ట్రంప్ 400 మిల్లియన్ డాలర్ల దూరంలో ఉన్నట్లు ఫోర్బ్స్ తెలిపింది2016 నుంచి అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో ట్రంప్ తన రియల్ ఎస్టేట్ కంపెనీని సరిగ్గా పట్టించుకోలేదు. అలాగే తన రియల్ ఎస్టేట్ కంపెనీలోని వాటాలను మంచి అవకాశమున్నప్పుడు విక్రయించకుండా తన వద్దే అంటిపెట్టుకోవడం వంటి తప్పిదాలు ట్రంప్ ఆస్తుల విలువ యధాతథంగా కొనసాగడానికి కారణంగా ఆ దేశ ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అధ్యక్ష పదవిని కోల్పోయిన తర్వాత తన వ్యాపారంపై దృష్టిపెట్టనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే కరోనా పాండమిక్ కారణంగా ఆయన తన రియల్ ఎస్టేట్ కంపెనీని లాభాల బాటలో పరుగులు పెట్టించలేకపోతున్నారు. అయితే తాను తలుచుకుంటే తన సంపాదనను పెంచుకోవడం పెద్దవిషయమేమీ కాదని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించినట్లు ఫోర్బ్స్ తెలిపింది.తన ఏలుబడిలో అమెరికాను గొప్పగా ఉద్ధరించినట్లు పదేపదే చెప్పుకుంటున్న డొనాల్డ్ ట్రంప్.. మరి తన వ్యాపార సాంప్రాజ్యాన్ని ఎందుకు ఉద్ధరించలేకపోతున్నారని ఆయన వ్యతిరేకులు ప్రశ్నిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అసమర్థ నాయకత్వానికి ఇది కూడా ఓ తార్కాణమని చెబుతున్నారు. మరి ట్రంప్ వ్యాపారం ఢీలా పడటానికి కరోనా పాండమిక్ కారణమో.. ఆయన అసమర్థ నాయకత్వమే కారణమో మరికొంత కాలం ఆగితేగానీ చెప్పలేమన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

# గోపవరం మండలంలో వైకాపా ఎందుకు గెలవలేదు



**కడప ఎంపీ అవినాష్ రెడ్డి సూటి ప్రశ్న**

కడప కడప జిల్లా అంతటా వైకాపా గాలులు వీచి మిర్చి స్థానిక ఎన్నికలలో మండలాలు జడ్పిటిసి స్థానాలు గెలవడం జరిగింది ఒక్క బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలంలోమాత్రం ఎంపీపీ జడ్పిటిసి స్థానాలు రెండు కూడా కోల్పోవాల్సి వచ్చింది లోపం ఎక్కడ జరిగిందని కడప పార్లమెంట్ సభ్యుడు అవినాష్ రెడ్డి సూటిగా వైకాపా నాయకులు కార్యకర్తలను ప్రశ్నించారు బుధవారం బద్వేల్ లోని ఒక ప్రైవేటు కళ్యాణ మండపంలో గోపవరం మండలం వైకాపా నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి బద్వేల్ వైకాపా అభ్యర్థి డాక్టర్ సుధా చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కడప నగర మేయర్ సురేష్ బాబు వైకాపా మాజీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గోపవరం మండలాన్ని వైకాపా కోల్పోవడం దురదృష్టకరమన్నారు లోపం ఎక్కడ జరిగిందో గానీ బద్వేల్ ఉప ఎన్నికల్లో ఇలాంటి లోపం జరగకుండా నాయకులు కార్యకర్తలు ఎప్పటినుంచే కలిసికట్టుగా కృషిచేసి భారీ మెజార్టీ తీసుకురావాలని ఆయన కోరారు గోపవరం మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు మండలంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఖర్చుతో పరిశ్రమ త్వరలో స్థాపిస్తునట్లు తెలిపారు ఈ పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా కొన్ని వందల మందికి పరోక్షంగా మరి కొన్ని వందల మందికి ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు సోమశిల జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా బద్వేలు గోపవరం ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు వైకాపా అభ్యర్థి డాక్టర్ సుధ కు భారీ మెజార్టీ తీసుకురావాల్సిన బాధ్యత నాయకులకు కార్యకర్తలపై ఉందన్నారు గతంలో జరిగిన పొరపాటు ఉప ఎన్నికల్లో జరగకుండా ఎప్పటినుంచి సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు ప్రతి ఓటర్ ను నాలుగైదు సార్లు కలిసి ఫ్యాన్ గుర్తు ఓట్లు వేయాలని కోరాలని ఆయన తెలిపారు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతో పాటు ఎందుకు సంబంధించిన కరపత్రా లు ప్రజలకు అందించాలని ఆయన కోరారు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే అనుకున్న మెజారిటీని తీసుకురావడం పెద్ద కష్టం కాదని అన్నారు ఇంకా పలు విషయాల గురించి ఆయన మాట్లాడారు

## అమరాతి పాఠం తొలగింపు

విజయవాడ, అక్టోబరు 6, (న్యూస్ పల్స్)అమరావతికి సంబంధించి జగన్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పదో తరగతిలో అమరావతి పాఠంను విద్యాశాఖ తొలగించింది. నూతనంగా ముద్రించిన పుస్తకాల్లో అమరావతి పాఠ్యాంశం కనిపించలేదు. 2014లో 12 పాఠాలతో పదో తరగతి తెలుగు పాఠ్య పుస్తకాన్ని ముద్రించారు. సంస్కృతిక వైభవం కింద రెండో పాఠ్యాంశంగా అమరావతిని చేర్చారు. తాజాగా పాఠశాల విద్యాశాఖ దాన్ని తొలగించి 11 పాఠాలతోనే ముద్రించారు. కొత్తగా ముద్రించిన పుస్తకాలను పాఠశాల విద్యాశాఖ ఆయా బడులకు సరఫరా చేసింది.అమరావతి పాఠంలో పూర్వ చరిత్ర మొదలు రాజధానిగా ఎంపిక, నిర్మాణ విషయాలూ అందులో వివరించారు. విద్యార్థుల నుంచి పాత తెలుగు పుస్తకాలను తీసుకుని కొత్త వాటిని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

### సార, మాదక ద్రవ్యాల కార్యకలాపాలపై ఉక్కుపాదం

**డిఎస్పి బాలచంద్రారెడ్డి**

రామచంద్రపురం సార, మాదక ద్రవ్యాలు అమ్మినా, తయారుచేసినా, రవాణా చేసినా అటువంటి కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని రామచంద్రపురం డిఎస్పి బాలచంద్రారెడ్డి హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం జొన్నాడ తారకరామ కాలనీలో జిల్లా ఎస్పీ ఎం రవీంద్రబాబు, ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ రమాదేవి ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున మూడు గంటల నుండి 6 గంటల వరకు డి.ఎస్.పితో పాటు మండపేట రూరల్ సిఐ శివగణేష్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్ఈబి, సివిల్ పోలీసులు కాలనీలో గల ప్రతి వీధిలోను సంయుక్తంగా జరిపిన దాడుల్లో సారా తయారు తయారుకు ఉపయోగించే 50 డ్రమ్ములు, 12 వంట గ్యాస్ సిలిండర్లు, 6 వంట పాత్రలు, 9 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఐదుగురుతో పాటుగా, తప్పించుకుని తిరుగుతున్న మరో పాత నేరస్తుడుని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి వెల్లడించారు. అలాగే ఈ దాడుల్లో ఎటువంటి పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, ఈ వాహనాలపై గతంలో పలు కేసులు నమోదయ్యాయని తెలిపారు. అలాగే స్వాధీనపరుచుకున్న ప్లాస్టిక్ డ్రమ్ములను సంఘటన స్థలంలోనే ధ్వంసం చేయగా, ద్విచక్ర వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో డిఎస్పీ బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ రామచంద్రపురం పోలీస్ డివిజన్ పరిధిలో సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారైనా సహించేది లేదని, వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. అలాగే సారా కార్యకలాపాల్లో పలుమార్లు అరెస్టయిన వారిపై పీడీ యాక్ట్ పై కేసులు నమోదు చేస్తామని అన్నారు. అలాగే ఇకపై డివిజన్ పరిధిలో నిత్యం దాడులు ఉంటాయని ఎవరైనా సారా, గంజాయ్ వంటి మాదక ద్రవ్యాలు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఎస్ఐ ఎస్ శివప్రసాద్, మండపేట పట్టణ ఎస్ఐ శివకృష్ణ, ఎస్ఈబి ఎస్ఐ లు ఈతకోట రవికుమార్, కె అన్నవరం పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు

విశాఖపట్నం విశాఖలో బాలిక మృతి కలకలం రేపుతోంది.బాలిక ఉంటున్న అపార్ట్ మెంట్లో కొంత మంది యువకులు ఉండడం ఆపై బాలిక అకస్మాత్తుగా అనుమానస్పదంగా మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ క్రమంలో మృతి చెందిన బాలిక కుటుంబ సభ్యులను టిడిపి నేతలు పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ , తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించి మృతికి గల కారణాలపై ఆరాదీశారు.అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో బాలికలలు, మహిళల పై దాడులు జరుగుతుంటే హోం మంత్రి 5 లేక 10 లక్షల చెక్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు.గాజువాకలో ఏడాది కాలంలో ముగ్గురు మహిళల పై దాడులు జరిగాయని,రాష్ట్ర ప్రభుత్వం బాధ్యుల పై చర్యలు తీసుకోవడంలో విఫలమైందని అన్నారు.పోలీస్లులను రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలగా వాడుకుంటుందని,దీన్ని కారణంతో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఘోరంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పావని కేసులో బాధ్యులను కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ బస్సు, కారు ఢీ?ఒకరు మృతి

పెద్దపల్లి అక్టోబరు 6, (న్యూస్ పల్స్ ఆర్టీసీ బస్సు బోల్తా.. పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు.. మంథని మండలంలోని గాడుదులగండి గుట్ట వద్ద హన్మకొండ కి వెళ్తున్న పరకాల డిపో కు చెందిన ఆర్టీసి బస్సు, ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. న్న బస్సులో ప్రయాణిస్తున్న 16 మందిలో ముగ్గురికి ప్రయాణికులకు తీవ్ర గాయాలుఅయ్యాయి. కారు డ్రైవరు మృతి చెందినట్లు ధ్రువీకరించారు మృతుడు ఖాన్ ల్ సాయి పేట వాసి వనీత్ గా గుర్తించారు. ఆ ప్రాంతంలో ఎక్కువగా లోయలు వుంటాయి. బస్సు మరింత ముందుగు పోయి లోయలో పడి ఉంటే పెను ప్రమాదం సంభవించేదు. క్షతగాత్రులను మంథని ఆసుపత్రికి తరలించారు.

## వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలి

నరసాపురం అక్టోబరు 6, (న్యూస్ పల్స్వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపించాలి మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ కోరారు.పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం మల్లవరం గ్రామంలో కార్యకర్తల సమావేశం మాట్లాడుతున్న షరీఫ్ పార్టీ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయా లని ఆయన కోరారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని అన్నారు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఎండగట్టాలి అన్నారు ప్రజలను చైతన్య పరచాలి అన్నారు నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ముందు ఉంటానని ఆయన అన్నారు ప్రజల పైన అనేక భారాలు మోపుతున్న ఈ ప్రభుత్వానికి త్వరలోనే గుణపాఠం చెప్పాలని ఈ కార్యక్రమంలో రాయుడు శ్రీరాములు జక్కం శ్రీమన్నారాయణ , నర్సాపురం పార్లమెంటు జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు పసుపులేటి రత్నమాల , టిడిపి కార్యకర్తలు , అభిమానులు , గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఆలూరు లో కిడ్నాప్ కలకలం

కర్నూలు అక్టోబరు 6, (న్యూస్ పల్స్ ఆలూరు లో కిడ్నాప్ కలకలం రేపింది. శ్రావణి అనే మహిళను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి కార్లో తీసుకుని వెళ్లారు. శ్రావణి భర్తే కిడ్నాప్ చేసి ఉంటాడని ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. విజయవాడకు చెందిన గోపి కృష్ణ ను శ్రావణి ఫేస్ బుక్ ద్వారా పరిచయం తో పెళ్లి చేసుకుంది. మూడు నెలల నుంచి ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడం తో ఆమె సొంతూరులో ఉంటుంది. విడాకులు కావాలని గతంలోనే పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మంగళవారం నాడు ఇంట్లో ఉంటున్న శ్రావణి ని కిడ్నాప్ చేసారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సీడబ్ల్యూసీ గోడంగు రిలయన్స్ సంస్థ లీజుకు ఇచ్చారు

నంద్యాల అక్టోబరు 6, ( విభారె) నంద్యాల పట్టణంలో బుధవారం నాడు సీడబ్ల్యూసీలో పనిచేసే 112 మంది కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు . రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు ప్రారంభించారు. దీక్షలలో సురేష్ తరుపున పనిచేయుచున్న 30 మంది హమాలీ కార్మికులు బుధవారం నాడు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్ కె మహమ్మద్ గౌస్,యూనియన్ నాయకులు రామకృష్ణ,శివలింగం,వెంకటరమణ,పరమేష్ ,మద్దిలేటిలతో పాటు 100 కార్మికులు పాల్గొన్నారు. ఈ దీక్షలను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,కె.మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడంలో వేగవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు సంస్థల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , దానిలో భాగంగానే సీడబ్ల్యూసీలో గత 30 సంవత్సరాల నుంచి నిల్వ ఉంచుతున్న బియ్యంను, గత 7నెలల నుండి ప్రైవేట్ గొడౌన్ లకు తరలింపు చేస్తున్నారని తెలిపారు , దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 15 కిలోమీటర్ల

### మరి మాసంగతి ఏమిటి

### హమాలీల ఆవేదన

రవాణా చార్జీలు అదనపు భారం అవుతున్న అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై లాభాలను అర్జిస్తూ, ప్రైవేటు గోడౌన్లలో బియ్యం నిల్వ ఉంచేలా చూసేందుకు జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు లక్షలలో డబ్బును ముట్టజెపుతున్నారని విమర్శించారు , దీనివల్ల హమాలీలకు పనులు లేకుండా చేస్తున్నారని తెలిపారు , ఇప్పటికే రాష్ట్ర సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్ ఐఏఎస్ , కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు , ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి , నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గారి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని అన్నారు. ఈ దీక్షలు ఇక్కడ నాలుగు రోజుల పాటు కొనసాగి అనంతరం జిల్లాలో ఉన్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇంటి వరకు నంద్యాల నుండి 11, 12 తేదీలలో పాదయాత్ర చేపట్టి అనంతరం ఆర్థికమంత్రి ఇంటిని ముట్టడిస్తామని అని అన్నారు. అదేవిధంగా నంద్యాల సిడబ్ల్యుసిలో ఉన్న రెండు గొడౌన్ లను రిలయన్స్ సంస్థ లీజుకు తీసుకున్నదని, 2గోడౌన్ లలో ఎగుమతి, దిగుమతి జరిగే వాటిని హమాలీలకు పని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైల దేవస్థానం లో 7వ తేదీ నుండి దసరా మహోత్సవాలు

శ్రీశైల దేవస్థానం అక్టోబరు 6, ( విభారె) అక్టోబర్ 7వ తేదీన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం లో దసరా మహోత్సవాలుఈ నెల 7 నుండి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిదిరోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించబడే ఈ దసరా మహోత్సవాలు అక్టోబర్ 15వతేదీతో ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శాస్త్రోక్తంగా నిర్వహించబడే ఈ ఉత్సవాలలో శ్రీ అమ్మవారికి నవదుర్గ అలంకారాలు, ప్రత్యేక నవావరణ పూజలు, స్వామి అమ్మవార్లకు వాహనసేవలు, చండీయాగం, రుద్రయాగం జరగనున్నాయి.ముఖ్యంగా కోవిడ్ నివారణ చర్యలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది.కాగా కోవిడ్ ముందుజాగ్రత్త చర్యలలో భాగంగా ఈ సంవత్సరం గ్రామోత్సవం నిలుపుదల చేయబడింది. అయితే శ్రీ స్వామి అమ్మవార్ల ప్రాకారోత్సవం (ఆలయ ఉత్సవం) యథావిధిగా జరిపించబడుతుంది. గ్రామోత్సవం నిలుపుదల చేసిన కారణంగా భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగాగంగాధర మండపం వద్ద ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీస్వామివారికి విశేష అర్చనలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, రుద్రయాగం, చండీయాగం, అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, స్వామి అమ్మవార్లకు వివిధ వాహనసేవలను నిర్వహించబడుతాయి.ఈ ఉత్సవాలకు నాందిగా 07,10,2021ఉదయం 8.30 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాల ప్రవేశం చేసి గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనము, దీక్షాసంకల్పం, కంకణపూజ, ఋత్విగ్వరణం, కంకణ కంకణధారణ జరిపించబడుతాయి.తరువాత అమ్మవారి యాగశాలలో అఖండస్థాపన, వాస్తుపూజ, వాస్తుహోమం, నవగ్రహ మండపారాధన, చండీ కలశస్థాపనము, చతుర్వేద పారాయణలు, విశేష కుంకుమార్చనలు, గణపతి పంచాక్షరీ, సుబ్రహ్మణ్య, బాల, నవగ్రహ జపానుష్టాలు, సూర్యనమస్కారాలు, కుంకుమార్చనలు, కుమారి పూజలు నిర్వహించబడుతాయి.అదేవిధంగా 10.45 గంటలకు శ్రీస్వామివారి యాగశాలలో యాగశాల ప్రవేశం చేసి శివసంకల్పం, గణపతిపూజ, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధనలు

# బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

### గురువారం నామినేషన్

కడప అక్టోబరు 6, ( విభారె) బద్వేలు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, బద్వేలు మాజీ ఎమ్మెల్యే పి.ఎం కమలమ్మను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి ముఖుల్ వాస్నిక్ నేడు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆ పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు బద్వేలు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పి.ఎం కమలమ్మ పోటీ చేస్తున్నట్లు పి.సి.సి అధ్యక్షులు డాక్టర్ సాకె శైలజానాథ్ తెలిపారు. పోరుమామిళ్ల పట్టణానికి చెందిన పి.ఎం కమలమ్మ 20.2.1956లో జన్మించింది. ఎం.ఎస్. సి కెమిస్ట్రీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా 30 సంవత్సరాలుగా పని చేస్తూ 2009లో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. 2009 లో బద్వేలు నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వుడు అయ్యాక నిర్వహించిన ఎన్నికల్లో పి.ఎం కమలమ్మ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి ఎల్ చెన్నయ్య పై 36,590 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తరువాత మారిన రాజకీయాల్లో కమలమ్మ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2014 - 2017 వరకు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యురాలుగా పనిచేశారు. ఏ.ఐ.సి.సి సభ్యురాలుగా, ఏ.పి.సి.సి కో -ఆర్డినేషన్ కమిటీ సభ్యురాలుగా 2019లో ఎన్నికల మేనిఫెస్టో కమిటీగా పని చేశారు. కమలమ్మ భర్త జె ప్రభాకర్, ఆమె కుమార్ కమల్ ప్రభాస్ కూడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఈ నెల 7వ తేదీ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు తెలిపారు.

# మీ పిల్లలు తరచూ మూత్ర విసర్జన చేస్తున్నారా? అయితే ఇది చదవండి




నేషనల్ చిల్డ్రన్స్ కంటిన్యూటీ సొసైటీ ప్రకారం, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు రోజుకు 8 లేదా అంతకంటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారు. ఇది ఏ సమస్య కాకపోయినా, దీన్ని సరిగ్గా చూసుకోవడం చాలా ముఖ్యం. రోజుకు 8 సార్లు కంటే ఎక్కువ మూత్ర విసర్జన చేసే పిల్లలకు కూడా ఈ క్రింది సమస్యలు ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు. మూత్ర ఆపుకొనలేని సాధారణ లక్షణాలు మూత్ర ఆపుకొనలేని సాధారణ లక్షణాలు 5 సంవత్సరాల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలలో తరచుగా మూత్రవిసర్జన అలవాట్లు జరుగుతాయి నొప్పిలేని మూత్రవిసర్జన మూత్ర మార్గము అంటువ్యాధులు ఉండవు మూత్రవిసర్జనను అణచివేయగలదు తక్కువ మూత్రవిసర్జన ఒక రోజు ఎక్కువ నీరు తాగడం లేదు మేల్కొనే సమయంలో లేదా రాత్రి సమయంలో మూత్రవిసర్జన హెర్నియాలో ఎటువంటి మార్పు లేదు 5-10 నిమిషాల వ్యవధిలో రోజువారీ మూత్రవిసర్జన. రోజుకు 40 సార్లు మూత్ర విసర్జన చేయండి, అంటే గంటకు 3-4 సార్లు వైద్య సలహా వైద్య సలహా మీ బిడ్డకు ఈ క్రింది లక్షణాలు ఏమైనా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది: మూత్రవిసర్జన సమయంలో చికాకు లేదా నొప్పి సంభవిస్తే పగటిపూట కూడా మీకు తెలియకుండా మూత్ర విసర్జన చేస్తే పిల్లలు రోజుకు ఒకటి కంటే ఎక్కువ నీరు తాగితే, మీరు మీ పిల్లల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. డయాబెటిస్: డయాబెటిస్: మీ పిల్లలకు డయాబెటిస్ ఉంటే తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది. తరచుగా దాహం మరియు నీరు పుష్కలంగా త్రాగాలి. బరువు తగ్గడం తరువాత అలసట మరియు స్థిరమైన అలసట ఉంటుంది. రక్తంలో అధిక గ్లూకోజ్ కీటోన్స్ వల్ల వస్తుంది, ఇవి మూత్రంలో విసర్జించబడతాయి. వైద్య పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చు. మూత్రాశయం వాక్యూమింగ్: మూత్రాశయం వాక్యూమింగ్: పిల్లలు సాధారణంగా ఆటకు ముందు మూత్ర విసర్జన చేయడం మర్చిపోతారు. లేదా వారు అరగంట ఆడటం మానేసి తర్వాత ఆడటం ప్రారంభిస్తారు. ఇది తప్పు. పూర్తిగా మూత్ర విసర్జన సాధన చేయండి. ప్రతి 2-3 గంటలకు ఒకసారి మూత్ర విసర్జన చేయమని వారిని ప్రోత్సహించండి. పాలినిటిస్ లేదా వోల్వోవాగినిటిస్ - పాలినిటిస్ లేదా వోల్వోవాగినిటిస్ - పాలీన్యూరిటిస్ పురుషాంగం వాపు మరియు వాల్వోవాగినిటిస్ పురుషాంగం వాపు. మీ పిల్లలకి ఇలాంటి మంట లక్షణాలు ఉంటే, వారు ఎక్కువగా మూత్ర విసర్జన చేస్తారు. స్నానం చేసిన తర్వాత జననేంద్రియాలను సరిగ్గా తుడిచివేయడం ఈ రకమైన సమస్యను కలిగిస్తుంది. పొల్లాగిరియా (పాలియురియా)

- వి1.6 బిలియన్ జూ లాటరీ భారతీయులకు నచ్చి లక్షల మంది ఆన్లైన్లో కొంటున్నారు ఒనీబిబినీ గాఎతిశ్రీవ ఫ్యాట్ బర్నర్: దీన్ని 14 రాత్రులు తినండి మరియు 5 కిలోల వరకు తగ్గండి! చివతిణష్ట్రబి ఒనీబబ సహజసిద్ధమైన హెయిర్ గ్రోత్! ఈ ఆయుర్వేద నూనెను వాడి చూడండి ఊజీతితీ గాతిశ్రీ పొల్లాగిరియా (పాలియురియా) - దీనికి ఖచ్చితమైన కారణం తెలియదు. అయితే ఇది పిల్లలు ఎక్కువగా మూత్ర విసర్జన చేస్తారు. 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు రోజుకు 30-40 సార్లు మూత్ర విసర్జన చేస్తారు. దీనికి ఇతర సంకేతాలు ఉ ండవు. డిప్రెషన్ ఒక కారకంగా భావిస్తారు. మూత్ర పరీక్షలు కూడా సాధారణమే. చికిత్స లేకుండా రెండు వారాలు లేదా ఒక నెలలో ఇది మెరుగుపడుతుంది. మూత్ర మార్గము అంటువ్యాధులు మూత్ర మార్గము అంటువ్యాధులు మూత్ర మార్గము ఇన్ఫెక్షన్ తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతుంది. లక్షణాలు: నొప్పి లేదా చికాకుతో మూత్రవిసర్జన, మూత్ర విసర్జన చేయవలసిన ఆవశ్యకత, వెన్నునొప్పి, నురుగు మూత్రం, నెత్తుటి మూత్రం, వికారం మరియు జ్వరం. మూత్ర నాళంలో బ్యాక్టీరియా సంక్రమణ ఉన్నట్లు చూపించడానికి కిడ్నీ పరీక్ష సహాయపడుతుంది. మీరు యాంటీబయాటిక్స్ తీసుకుంటే ఈ ఇన్ఫెక్షన్ నుండి బయటపడవచ్చు. మధుమేహం మధుమేహం కొన్నిసార్లు ఈ తరచుగా మూత్రవిసర్జన అలవాటు పిల్లలలో మరియు డయాబెటిస్‌లో తక్కువ యాంటీ-మూత్రవిసర్జన హార్మోన్ స్రావాన్ని సూచిస్తుంది. శరీరంలో స్రవించే యాంటీ మూత్రవిసర్జన హార్మోన్‌తో పాటు మూత్రపిండాలు సరిగా పనిచేయడం లేదని సూచిస్తుంది. ఈ హార్మోన్ స్థాయిని బట్టి మూత్రపిండాలు శరీరం నుండి నీటిని పీల్చుకోగలవు. ఈ హార్మోన్ సరిగా స్రవించకపోతే కిడ్నీ తన పనిని సక్రమంగా చేయడం జరగదు. ఇది తరచుగా మూత్రవిసర్జనకు దారితీస్తుంది. చికిత్సలు చికిత్సలు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు - ఇది పిల్లలలో సాధారణ ఇన్ఫెక్షన్. యాంటీబయాటిక్స్ తీసుకుంటే పరిష్కారం సరిపోతుంది. డయాబెటిస్ - ఇది ఆహారం మరియు జీవనశైలి వల్ల వస్తుంది. పిల్లలు వారి రక్తంలో చక్కెర స్థాయిలను తరచుగా పర్యవేక్షించాలి. మందులు మరియు ఇన్సులిన్ ఇంజెక్షన్లు దీనిని నియంత్రిస్తాయి. పాలీన్యూరిటిస్ లేదా వాల్వోవాగినిటిస్ - పిల్లలు వారి జననాంగాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు. మానసిక ఒత్తిడి మానసిక ఒత్తిడి ఒత్తిడి కారణంగా తరచుగా మూత్రవిసర్జన కూడా జరుగుతుంది.

# పెరిగిన టమాట ధరలు

కర్నూలుఅక్టోబరు 6, ( విభారె) టమాట ధర ఎప్పుడు పెరుగుతుందో... ఎప్పుడు తగ్గుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పత్తికొండ మార్కెటులో ఒక్కసారిగా ధరలు జిగేల్మన్నాయి. ఒక కిలో రూ.10 నుంచి రూ.30 పలికింది. 'పంట' అయిపోయిన తర్వాత ధరలు పెరగడంతో చాలా మంది రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు. కర్నూలు జిల్లాలో పత్తికొండ, తుగ్గలి, దేవనకొండ, మద్దికెర తదితర ప్రాంతాల్లో ఈ ఖరీఫ్లో సుమారు 1,200 హెక్టార్లలో టమాట సాగైంది. పత్తికొండ మార్కెటుకు వారం రోజుల కిందటి వరకు నిత్యం 250-300 టన్నులు వచ్చేది. ప్రస్తుతం 100 నుంచి 120 టన్నులకు పడిపోయింది. " రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో మూడ్రోజులుగా టమాటకు మంచి డిమాండు ఉంది.. సరుకు నాణ్యతను బట్టి వ్యాపారులు మంచి ధరపెడుతున్నారు...

# రామాయణం 3డి .. ఆ ఇద్దరు టాప్ స్టార్స్ రెడీ!



రామాయణం 3డి .. చాలా కాలంగా చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ ఇది. ఇందులో హృతిక్ రోషన్ రావణాసురుడిగా నటించేందుకు ఆస్కారం ఉందని లేదూ శ్రీరాముడిగానే నటిస్తారని కూడా గుసగుసలు వినిపించగా.. ఇందులో రణబీర్ మరో కీలక పాత్రలో నటించే ఆస్కారం ఉందని టాక్ వినిపించింది. ప్రభాస్.. మహేష్ సహా పలువురు స్టార్లను నిర్మాతలు సంప్రదించారన్న కథనాలు వైరల్ అయ్యాయి.తాజా సమాచారం మేరకు.. హృతిక్ రోషన్ - రణబీర్ కపూర్ అక్టోబర్ 4న ఒక నిర్మాత కార్యాలయం వెలుపల కలిసి కనిపించారు. అక్కడి నుంచి ఫోటోలు బయటకు రాగానే.. ఈ కలయిక పై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. రామాయణం 3డి ఇక మొదలైనట్టేనన్న గెస్ వేడెక్కించింది. నమిత్ మల్హోత్రా కార్యాలయాన్ని సందర్శించిన హృతిక్ - రణబీర్ రామాయణం గురించి చర్చించి ఉంటారని అంతా భావించారు. నిర్మాత మధు మంతెన దర్శకుడు నితేష్ తివారీలతో ఆ ఇద్దరూ సమావేశమయ్యారని గుసగుసలు వినిపించాయి. ఈ చిత్రానికి మధు మంతెన -అల్లు అరవింద్- నమిత్ మల్హోత్రా నిర్మించనున్నారు. నితేష్ తివారీ .. రవి ఉద్యవార్ ఇద్దరు డైరెక్టర్లుగా కొనసాగుతారని సమాచారం.ఈ చిత్రంలో హృతిక్ రోషన్ .. రణ్ బీర్ కపూర్ వరుసగా రావణ్ - రామ్ పాత్రలు పోషిస్తారని తెలిసింది. సీత పాత్రధారిని ఇంకా వెతకాల్సి ఉంది. దీపిక పదుకొనే పేరు వినిపించినా ఇంకా కన్ఫామ్ కాలేదు. దీపావళి సందర్భంగా ఈ బృందం రామాయణ నటీనటుల గురించి వివరాల్ని అందిస్తుందని భావిస్తున్నారు. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ఈ సినిమా ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం హృతిక్ 'విక్రమ్ వేద' షూటింగ్ కోసం అబుదాబిలో ఉన్నారు. అయితే రణబీర్ కూడా దర్శకుడు 'లవ్ రంజన్' తదుపరి చిత్రాన్ని పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత 'బ్రహ్మాస్త్ర' చివరి 10 రోజుల షూటింగ్ చేయాల్సి ఉంది.బాహుబలి రిలీజ్ తర్వాత మొదలైంది 'రామాయణం' టాపిక్. ఓవైపు హిందీలో మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ 'మహాభారతం' సిరీస్ ని 1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించేందుకు సన్నాహకాల్లో ఉన్నారని కథనాలు వస్తున్న క్రమంలో తెలుగు-హిందీ-తమిళ భాషల్లో భారీగా రామాయణం చిత్రాన్ని తెరకెక్కించనున్నారని తెలిసింది. ఈ సినిమాకి దాదాపు 500కోట్లు పైగా ఖర్చు చేయనున్నారని కూడా కథనాలు వచ్చాయి. ఆ తర్వాత కేరళ ప్రభుత్వంతో లొకేషన్ల పరంగా ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి తెలిసినదే.భారీ కాస్టింగ్ ఎంపికలు.. సాంకేతికంగా అత్యున్నత అంశాల మేళవింపు వగైరా వగైరా కారణాలు ఈ ఆలస్యమైంది. దీంతో పాటే బాస్ అరవింద్ ఆహా-ఓటీటీ నిర్వహణపై పూర్తిగా దృష్టి సారించడం కూడా ఒక కారణం అయ్యిండొచ్చని భావించవచ్చు. ఎట్టకేలకు హిందీలో ఈ ఏడాది దీపావళి నుంచి రామాయణం మొదలుకానుందని తెలుస్తోంది. సౌత్ లో ఉన్న భారీ కాస్టింగ్ తోనే ఈ సినిమాను నిర్మించబోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా త్రేత యుగంలో మొదలై కలియుగంలో ముగిసే ఓ ట్రయాలజీ సిరీస్ తరహాలో ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటుందని తెలుస్తోంది. అయితే మోడ్రన్ డేస్ కనెక్టివిటీ అంశాలను స్క్రిప్టులో ఏ విధంగా ప్రస్తావించారన్నది ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ కానుంది. పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించే వరకూ వేచి చూడాల్సిందే.ట్రయాలజీ కేటగిరీలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్రానికి అల్లు అరవింద్- మధు మంతెన- నమిత్ మల్హోత్రా సంయుక్తంగా దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ పెట్టేందుకు సిద్ధమయ్యారని ఇటీవల గుసగుసలు వినిపించాయి. ఈ సినిమాలో రాముని పాత్ర ఇంకా ఖరారు కాలేదని.. కీలకమైన ఆంజనేయుడు.. లక్ష్మణుడు.. భరత శత్రుఘ్నుల పాత్రలకు వాలి సుగ్రీవుల పాత్రలకు కూడా ఎంపికలు జరుగుతున్నాయన్న టాక్ వినిపిస్తోంది.

# 'ఆదిపురుష్' హాలీవుడ్ రేంజ్ విజువల్ ట్రీట్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఓమ్ రౌత్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ ఆదిపురుష్. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా నెలలు అయ్యింది. కాని కరోనా వల్ల సినిమా షూటింగ్ ఆలస్యం అవుతోంది. షూటింగ్ ఆలస్యం అయినా విడుదల విషయంలో ఎలాంటి మార్పు లేదు అంటూ చిత్ర యూనిట్ సభ్యులు మరోసారి ఈ సినిమాను వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. 400 కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమా లో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ సినిమాల రేంజ్ లో ఉంటాయని అంటున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ సినీ చరిత్రలో అత్యధిక వీఎఫ్ఎక్స్ వర్క్ ఉన్న బాహుబలి 2 సినిమా నిలిచింది. కాని ఇప్పుడు ఆదిపురుష్ అంతకు మించి అన్నట్లుగా ఉండబోతుంది. రికార్డు బ్రేకింగ్ బడ్జెట్ తో రూపొందబోతున్న ఈ సినిమా రామాయణ ఇతివృత్తంతో రూపొందుతున్న విషయం తెల్సిందే.రాముడిగా ప్రభాస్ నటిస్తుండగా రావణాసూరుడిగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నాడు. సీత పాత్రలో కృతి సనన్ నటిస్తోంది. బాలీవుడ్ తో పాటు అన్ని భాషల ప్రముఖ నటీనటులను ఈ సినిమాలో చూపిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ పరంగా బాహుబలి 2 కు నాలుగు రెట్ల విజువల్ ట్రీట్ ఇస్తుందనే నమ్మకంను యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ సంస్థలు ఈ సినిమా వీఎఫ్ఎక్స్ కోసం వర్క్ చేస్తున్నాయి. దాదాపుగా రెండు వందల కోట్లు వీఎఫ్ఎక్స్ వర్క్ కోసం వినియోగిస్తున్నారు అంటూ బాలీవుడ్ మీడియా వర్గాల్లో కూడా టాక్ వినిపిస్తుంది. మొత్తానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న వీఎఫ్ఎక్స్ ప్రొఫెషనల్స్ ఈ సినిమాను హాలీవుడ్ మూవీ రేంజ్ లో నిలుపుతారని అంటున్నారు.ఆదిపురుష్ కు ముందు ప్రభాస్ రాధే శ్యామ్ సినిమాతో రాబోతున్నాడు. అంతే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సలార్ సినిమా కూడా వచ్చే సమ్మర్ లో రాబోతుందని అంటున్నారు. ఒక వేళ ఆ తేదీ మిస్ అయితే ఆదిపురుష్ తర్వాత వచ్చే దసరా పండుగ సందర్భంగా సలార్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రభాస్ కు ఆదిపురుష్ తో పాన్ వరల్డ్ స్టార్ డమ్ రావడం ఖాయం అని.. ఆ తర్వాత ప్రభాస్ నుండి వచ్చే సినిమాలను హాలీవుడ్ ప్రేక్షకులు ఖచ్చితంగా ఆధరిస్తారు అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఆదిపురుష్ తర్వాత ఇండియన్ సినిమా రేంజ్ మారిపోతుంది. ఖచ్చితంగా హాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ నుండి ప్రేక్షకుల వరకు అంతా కూడా ముక్కున వేలేసుకుని మరీ ఇండియన్ సినిమాల వైపు చూస్తారు అనేది అందరి నమ్మకం.

# సన్ ఆఫ్ ఇండియాలో ఎవరిని టార్గెట్ చేశారు... ?




ఇపుడు వస్తున్న సినిమాల్లో డైలాగులు భారీగా ఉంటున్నాయి. వర్తమాన రాజకీయ పరిస్థితుల మీద సినిమాలు తీస్తే మాత్రం కచ్చితంగా జనాల మద్దతు లభిస్తుంది. అదే సమయంలో కొన్ని వివాదాలు కూడా దానితో పాటే వెంట వస్తాయి. ఈ మధ్యనే రిలీజ్ అయిన హీరో సాయి ధరమ్ తేజ్ రిపబ్లిక్ మూవీలో డైలాగుల మీద రాజకీయ వర్గాల్లో కూడా చర్చ సాగుతోంది. నిజానికి రాజకీయ వ్యవస్థ మీద సినిమాలు వస్తే ఎవరో ఒకరు భుజాలు తడుముకుంటారు. కానీ ఆ దెబ్బ అందరికీ తగులుతుంది. వారూ వీరు అని కాదు టోటల్ పాలిటిక్స్ నే ఏకిపారేస్తున్న సినిమాలు కూడా చాలానే ఉన్నాయి. అయితే ఇపుడున్న రాజకీయాలలో చూస్తే రిపబ్లిక్ సినిమా కొన్ని వర్గాల రాజకీయ నేతలకు ఉత్సాహంగా కూడా ఉంది.అయితే ఇపుడు మరో పొలిటికల్ సినిమాగా సన్ ఆఫ్ ఇండియా వస్తోంది. దీనిని కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నిర్మించి మరీ నటిస్తున్నారు. మోహన్ బాబు ఈ మధ్య కాలంలో హీరోగా నటించిన సినిమాలు పెద్దగా లేవు. ఆయన కూడా అడపా తడపా సినిమాలు చేస్తున్నారు. అదే టైమ్ లో తన నటనాతృష్ణకు తీర్చుకోవడానికి మంచి పాత్ర వస్తే డేరింగ్ గా నిర్మించి మరీ యాక్ట్ చేస్తున్నారు. ఇపుడు అలాంటిదే సన్ ఆఫ్ ఇండియా అంటున్నారు. ఈ మధ్యన మోహన్ బాబు కొన్ని మీడియా చానళ్ళకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో ఆ సినిమా గురించి చూచాయగా చెప్పుకొచ్చారు.అలాగే ఆ సినిమాలో కొన్ని డైలాగులను కూడా ఆయన వల్లె వేశారు. చూడబోతే ఈ మూవీ పక్కా రాజకీయ వాసనలతోనే ఉండబోతోంది అని అర్ధమవుతోంది. మరి ఎవరిని ఈ మూవీలో టార్గెట్ చేశారు అన్నదే చర్చగా ఉంది. మోహన్ బాబు కూడా ఒకపుడు యాక్టివ్ పొలిటీషియన్ గా ఉన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం తెలుగుదేశంతో మొదలైంది. రాజ్యసభ మెంబర్ గా కూడా పనిచేశారు. ఆ తరువాత బీజేపీ వైసీపీలకు మద్దతు ఇచ్చారు. ఇక తనకు ఇక మీదట రాజకీయాల్లో ఆసక్తి లేదని కూడా తాజాగా ఆయన చెప్పుకున్నారు. కానీ ఆయన సన్ ఆఫ్ ఇండియా లో డైనమైట్ల లాంటి డైలాగులు బోలెడు ఉన్నాయని అంటున్నారు. వాటిని ఆయన మాట్లాడే దాంట్లోనే ఒక రకమైన ఇంటరెస్ట్ వస్తోంది. ఈ మూవీని వచ్చే ఏడాది అన్నీ చూసుకుని రిలీజ్ చేస్తారని అంటున్నారు. మోహన్ బాబు ఈ మూవీలో పేల్చే డైలాగులు ఎవరి మీద ఎందుకు అన్నదే ఇపుడు హాట్ హాట్ డిస్కషన్ గా ఉంది. మూవీ రిలీజ్ అయితే తప్ప అసలు గుట్టు ఏంటన్నది తెలియదు మరి.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్..!




త్వరలో ప్రారంభంకానున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు ఓ షాకింగ్ వార్త పెద్ద తలనొప్పిగా మారింది. యువ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మెగా టోర్నీలో ఆడటం అనుమానంగా ఉందని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున ఆడుతున్న వరుణ్..మోకాళ్ల నొప్పులతో సతమతమవుతున్నాడు. పెయిన్ కిల్లర్ లేకుండా అతను బరిలోకి దిగే పరిస్థితి లేదు. దీంతో పొట్టి ప్రపంచకప్‌కు అతను అందుబాటులో ఉంటాడా లేదా అన్నది అనుమానంగా మారింది.ఈ నేపథ్యంలో వరుణ్ స్థానంలో చహల్‌ను జట్టులోకి తీసుకునే అంశం బీసీసీఐ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అక్టోబరు 10 వరకు తుది జట్లలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశం ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే, వరుణ్.. ప్రస్తుత ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున 13 మ్యాచ్‌ల్లో 15 వికెట్లతో సూపర్ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. 30 ఏళ్ల ఈ మిస్టరీ స్పిన్నర్ టీమిండియా తరఫున 3 టీ20ల్లో 2 వికెట్లు, 27 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 33 వికెట్లు పడగొట్టాడు.

## ముందు యశస్వి.. ఇప్పుడు లామ్రోర్

ఐపీఎల్ 2021 సెకండ్‌ఫేజ్‌లో భాగంగా ముంబై ఇండియన్స్, రాజస్తాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో రాజస్తాన్‌పై ముంబై ఇండియన్స్ భారీ తేడాతో విజయం సాధించింది. కాగా మ్యాచ్ అనంతరం రాజస్తాన్ యువ ఆటగాడు మహిపాల్ లామ్రోర్ దిగ్గజ ఆటగాడు.. ముంబై ఇండియన్స్ మెంటార్ సచిన్ టెండూల్కర్‌ను కలిశాడు. ఈ సందర్భంగా లామ్రోర్ తన ఆరాధ్య




ఆటగాడి నుంచి సలహాలు, సూచనలు అందుకున్నాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న బ్యాట్‌పై సచిన్ ఆటోగ్రాఫ్‌ను తీసుకొని మురిసిపోయాడు. నా దైవం నుంచి ఏ గిఫ్ట్ వచ్చినా నాకు సమ్మతమే అనే రీతిలో ఫోటోను షేర్ చేశాడు. కాగా అంతకముందు యశస్వి జైశ్వాల్ సచిన్‌ను కలిశాడు. ఆ తర్వాత సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఈ సందర్భంగా సచిన్ చేతిలో ఏదో మాయ ఉందని.. అతను తన ఆటోగ్రాఫ్‌ను గిఫ్ట్‌గా ఇవ్వగానే యశస్వి ఫిఫ్టీ కొట్టాడు. ఇప్పుడు మహిపాల్ కలిశాడు.. మరి తర్వాతి ఏం జరుగుతుందో చూడాలి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190